


# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

GST No.37ACDFM5465G1Z1

RNI-APTEL/2012/46499

No: KNL/3`78(D)/2026`2028


సమాజ సంస్కరణకు గురజాడ రచనలు చిరస్థాయి స్ఫూర్తి.




Published From : KURNOOL circulated at Nandyal,Srikakulam,VishakaPatanam,Vijayanagaram,East Godavari ,West Godavari, Krishna, Guntur,Prakasam, Nellore,Chittoor, Kurnool,Kadapa,Anantapuram, Hyderabad


ఎడిటర్ : ఎం. మహేష్ యాదవ్ సంపుటి -14 సంచిక - 266 పేజీలు - 08 వెల - 05/- మంగళవారం 22-09-2026


## కుప్పం యువ పారిశ్రామికవేత్తలకు
# భరోసా

**సూపర్ సిక్స్, సంజీవని పథకాల అమలు తీరుపై ఆరా**

- కుప్పంలో వివిధ పథకాల లబ్ధిదారులతో సీఎం చంద్రబాబు ముఖాముఖి
- త్వరలో రాష్ట్రవ్యాప్తంగా సంజీవని కార్యక్రమం విస్తరణకు ప్రణాళిక
- వ్యవసాయం, పర్యాటకం, మౌలిక వసతులపై అధికారులకు కీలక ఆదేశాలు



ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తన సొంత నియోజకవర్గం కుప్పంలో విస్తృతంగా పర్యటించి, పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై సమీక్ష జరిపారు. ప్రభుత్వ పథకాల లబ్ధిదారులతో నేరుగా మాట్లాడి, క్షేత్రస్థాయిలో వాటి అమలు తీరును అడిగి తెలుసుకున్నారు. ఈ పర్యటనలో భాగంగా సూపర్ సిక్స్ పథకాలు అందుకుంటున్న లబ్ధిదారులతో ఆయన ముఖాముఖి నిర్వహించారు. తల్లికి వందనం, స్త్రీశక్తి, అన్నదాత సుఖీభవ, ఎన్టీఆర్ భరోసా వంటి పథకాల ద్వారా అందుతున్న ప్రయోజనాలు, వాటితో కుటుంబంలో వచ్చిన ఆర్థిక మార్పుల గురించి లబ్ధిదారులను సీఎం అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా, కుప్పంలోని యువ పారిశ్రామికవేత్తలతో సమావేశమై వారికి ప్రభుత్వ ప్రోత్సాహంపై భరోసా ఇచ్చారు. పైలట్ ప్రాజెక్టుగా అమలవుతున్న సంజీవని సేవల లబ్ధిదారులతో మాట్లాడి, పథకం పనితీరుపై ఆరా తీశారు. త్వరలోనే ఈ కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, “ప్రతి పేద కుటుంబానికి అండగా నిలవాలనే లక్ష్యంతో,


మిగతా 2లో


## సాగునీటి ప్రాజెక్టులకు నిధుల
# కొరత లేదు.

- నీటిపారుదల ప్రాజెక్టులకు రూ.6 వేల కోట్ల వరకు నిధులు
- భూసేకరణకు ఇప్పటికే రూ.2,550 కోట్లు విడుదల
- లబ్ధిదారులకు పరిహారం చెల్లింపులు వేగవంతం చేయాలని ఆదేశం
- పెండింగ్ భూసేకరణ, ఆర్అండ్ఆర్ పనులు త్వరగా పూర్తి చేయాలి



రాష్ట్రంలోని నీటిపారుదల ప్రాజెక్టుల నిధుల విడుదలపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి శుభవార్త చెప్పారు. నీటిపారుదల ప్రాజెక్టులకు అవసరమైన భూసేకరణ, అటవీ భూముల పరిహారం, ఆర్అండ్ఆర్ పనులను వేగవంతం చేయాలని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలోని అన్ని నీటిపారుదల ప్రాజెక్టులకు సంబంధించిన పెండింగ్ భూసేకరణ, అటవీ భూముల పరిహారం, పునరావాసం-పునరావాస పునరుద్ధరణ పనుల పురోగతిపై రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు నేడు అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.


మిగతాది 2లో


## చైనాకు భారత ఎగుమతులు జోరు.. 40 శాతం వృద్ధి!

- చైనాకు భారీగా పెరిగిన భారత ఎగుమతులు
- గత ఐదు నెలల్లో దాదాపు 40 శాతం వృద్ధి నమోదు
- ఎలక్ట్రానిక్స్ వస్తువుల ఎగుమతుల్లో గణనీయమైన పెరుగుదల
- ఏఐ, డేటా సెంటర్ల వల్లే డిమాండ్ పెరిగిందంటున్న




## 31 చిత్రాలపై కేంద్రం ఆంక్షలు

- కేరళ ఫిల్మ్ ఫెస్టివల్‌లో 31 చిత్రాలకు సెన్సార్ మినహాయింపు నిరాకరణ
- ఇది భావ ప్రకటనా స్వేచ్ఛపై దాడి అని కేంద్రంపై శశిథరూర్ విమర్శ
- నిర్ణయాన్ని పునఃసమీక్షించాలని కోరిన కేరళ చలనచిత్ర అకాడమీ
- రాజకీయ, సామాజిక అంశాలపై ఉన్న చిత్రాలను తిరస్కరించినట్లు ఆరోపణలు

కేరళలో నిర్వహించనున్న 18వ అంతర్జాతీయ డాక్యుమెంటరీ, షార్ట్ ఫిల్మ్ ఫెస్టివల్ (ఐడీఎస్ఎఫ్ఎఫ్‌కే)లో ప్రదర్శించాల్సిన 31 చిత్రాలకు సెన్సార్ మినహాయింపు ఇచ్చేందుకు కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ నిరాకరించడం




## టీచర్ల నిరసనతో శాప్ వద్ద
# ఉద్రిక్తత!

**విజయవాడ శాప్ కార్యాలయం వద్ద స్పోర్ట్స్ కోటా టీచర్లపై వైసీపీ నేతల దాడి యత్నం**

- తమ నియామకాలు పారదర్శకమని చెప్పేందుకు వచ్చిన టీచర్లు.. అక్రమాలంటూ వైసీపీ నిరసన
- ఘటనపై సీఎం చంద్రబాబు తీవ్ర ఆగ్రహం, రౌడీయిజం చేస్తే తోకలు కత్తిరిస్తామని హెచ్చరిక



విజయవాడలోని స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (శాప్) కార్యాలయం వద్ద మెగా డీఎస్సీ స్పోర్ట్స్ కోటాలో ఎంపికైన ఉపాధ్యాయులపై వైసీపీ నేతలు దాడికి యత్నించారన్న ఆరోపణలపై సీఎం చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కుప్పం పర్యటనలో ఉన్న ఆయన ఈ ఘటనపై తీవ్రంగా స్పందించారు.


మిగతాది 2లో


## రాయదుర్గంలో పేదలకు ఇళ్ల భరోసా


- రాయదుర్గంలో ఇందిరమ్మ టవర్స్‌కు శంకుస్థాపన
- ప్రతి నియోజకవర్గంలో లక్ష ఇళ్లు నిర్మిస్తామన్న మంత్రి పొంగులేటి
- గత ప్రభుత్వం పేదలను నిర్లక్ష్యం చేసిందని విమర్శ
- ఎల్3 కేటగిరీ లబ్ధిదారుల విషయంలో స్పష్టతనిచ్చిన ప్రభుత్వం




శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని రాయదుర్గంలో ‘ఇందిరమ్మ టవర్స్’ నిర్మాణానికి తెలంగాణ రాష్ట్ర మంత్రి

## మాజీ మావోయిస్టుల
# కొత్త పార్టీ!

- లంకా పాపిరెడ్డి, అడ్వొకేట్ బల్ల రవీంద్రనాథ్ నేతృత్వంలో పార్టీ
- పార్టీ నిర్మాణంలో దేవ్‌జీ, సంగ్రామ్ ల భాగస్వామ్యం లేనట్టు సమాచారం
- గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు సిద్ధమవుతున్న పార్టీ



తెలంగాణ దశాబ్దాల సామాజిక, రాజకీయ ఆకాంక్షలకు, ఉద్యమ భావజాలానికి ప్రాతిపదికగా రాష్ట్ర రాజకీయ యవనికపై త్వరలోనే నూతన పార్టీ ఆవిర్భవించేందుకు వేగంగా అడుగులు పడుతున్నాయి. దాదాపు ఐదు దశాబ్దాలుగా విప్లవోద్యమాల్లో చురుగ్గా పనిచేసి, తదనంతరం సామాన్య జీవితంలోకి అడుగుపెట్టిన మాజీ మావోయిస్టులే ప్రధాన చోదకశక్తిగా ‘జన తెలంగాణ పార్టీ’ రూపుదిద్దుకుంటోంది.


మిగతాది 2లో


## ఢిల్లీ యూనివర్సిటీ ఎన్నికలు :గెలిచే ఛాన్స్ అలా చేజార్చుకున్న కాంగ్రెస్!

- ఢిల్లీ యూనివర్సిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ విద్యార్థి విభాగం ఎన్ఎస్‌యూఐకి ఘోర పరాజయం
- టికెట్ల కేటాయింపులో చేసిన పొరపాటే ఓటమికి కారణమని విశ్లేషణ
- టికెట్ నిరాకరించడంతో రెబల్‌గా పోటీ చేసిన దీపాంశు షోకీన్ ఘనవిజయం

ఢిల్లీ విశ్వవిద్యాలయ విద్యార్థి సంఘం ఎన్నికల్లో కాంగ్రెస్ అనుబంధ విద్యార్థి విభాగం ఎన్ఎస్‌యూఐ ఘోర పరాజయాన్ని చవిచూసింది. ఈ ఎన్నికల్లో ఒక్క సీటు కూడా సాధించలేకపోయిన ఎన్ఎస్‌యూఐకి ఏబీవీపీ రూపంలో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఏబీవీపీ మూడు కీలక స్థానాలను కైవసం చేసుకోగా, ఎన్ఎస్‌యూఐ టికెట్ నిరాకరించిన




## దేశంలోనే అతిపెద్ద నెట్‌వర్క్..

**హైదరాబాద్‌లో తన నాలుగో క్లౌడ్ రీజియన్‌ను ప్రారంభించిన మైక్రోసాఫ్ట్**

- భారత్‌లో అతిపెద్ద హైపర్‌స్కేల్ క్లౌడ్ నెట్‌వర్క్‌గా మైక్రోసాఫ్ట్ అవతరణ
- ప్రపంచ డేటాలో భారత్ వాటా 20 శాతం
- డేటా సెంటర్ల సామర్థ్యం 3 శాతమేనన్న సంస్థ
- ఏఐ, క్లౌడ్ సేవలకు పెరుగుతున్న డిమాండ్‌ను అందుకునేందుకు విస్తరణ

టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్, భారతదేశంలో తన క్లౌడ్,



# ఢిల్లీ యూనివర్సిటీ ఎన్నికలు: గెలిచే ఛాన్స్ అలా చేజార్చుకున్న కాంగ్రెస్!

గెలుచుకోవడం గమనార్హం. టికెట్ల కేటాయింపులో నాయకత్వం తీసుకున్న అనాలోచిత నిర్ణయమే ఈ పరాజయానికి దారితీసిందని విశ్లేషణలు వెలువడుతున్నాయి.

ఈ ఎన్నికల్లో ఫలితాలను ప్రభావితం చేయడంలో రెండు నిర్ణయాలు ప్రధాన పాత్ర పోషించాయని విశ్లేషకులు భావిస్తున్నారు. తొలుత అధ్యక్ష అభ్యర్థిగా భావించిన దీపాంశు షోకీన్‌ను చివరి నిమిషంలో పక్కన పెట్టడం ఎన్ఎస్‌యూఐ చేసిన అతిపెద్ద తప్పిదంగా మారింది. ఏబీవీపీ అభ్యర్థి కూడా జాట్ వర్గానికి చెందిన నేత కావడంతో ఓట్లు చీలకుండా ఉండేందుకు, తాను అధ్యక్ష పదవికి బదులుగా ఉపాధ్యక్ష పదవికి పోటీ చేస్తానని షోకీన్ ప్రతిపాదించారు. అయితే, ఎన్ఎస్‌యూఐ ఇన్‌ఛార్జ్ కన్హయ కుమార్ దీనిని క్రమశిక్షణా రాహిత్యంగా పరిగణించి, అతడిని ప్యానెల్ నుంచి తొలగించారు. షోకీన్ స్థానంలో విజయ్ శంకర్ మీనాను అధ్యక్ష బరిలోకి దించిన పార్టీ, ఉపాధ్యక్షుడిగా కాంగ్రెస్ సీనియర్ నేత మనీశ్ ఛత్రత్ కుమారుడు వీర్ ఛత్రత్‌కు టికెట్ ఇచ్చింది. షోకీన్ నిష్క్రమణతో చేజారుతున్న జాట్ సామాజిక వర్గ ఓట్లను కాపాడుకునేందుకు, జాయింట్ సెక్రటరీ అభ్యర్థిగా ఉన్న విశేష్ యాదవ్‌ను మార్చి అతని స్థానంలో గోపాల్ చౌదరిని నిలబెట్టారు. దీంతో మనస్తాపానికి గురైన విశేష్ యాదవ్ సైతం రెబల్ అభ్యర్థిగా రంగంలోకి దిగారు.

ఎన్నికల ఫలితాల్లో ఈ పరిణామాలు స్పష్టమైన ప్రభావాన్ని చూపాయి. స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన దీపాంశు షోకీన్ ఏకంగా 13,000 ఓట్లకు పైగా భారీ మెజారిటీతో ఉపాధ్యక్షుడిగా విజయం సాధించారు. కాగా, ఎన్ఎస్‌యూఐ అధికారిక అభ్యర్థికి కనీసం 'నోటా' కంటే తక్కువ ఓట్లు రావడం గమనార్హం. అధ్యక్ష పదవికి పోటీ చేసిన విజయ్ శంకర్ మీనా కేవలం 2,000 ఓట్ల స్వల్ప తేడాతో ఓటమి పాలయ్యారు. జాయింట్ సెక్రటరీ రేసులో ఏబీవీపీ విజయం సాధించగా, రెబల్ అభ్యర్థి విశేష్ యాదవ్ రెండో స్థానంలో, ఎన్ఎస్‌యూఐ అభ్యర్థి మూడో స్థానంలో నిలిచారు.

ఈ అనూహ్య పరాజయంపై కాంగ్రెస్ అధిష్ఠానం తీవ్రంగా స్పందించింది. పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ దీనిపై అత్యవసర సమావేశం నిర్వహించగా, రాహుల్ గాంధీ స్వయంగా కన్హయ కుమార్ నుంచి వివరణ కోరినట్లు సమాచారం. నీట్ పేపర్ లీక్, హాస్టల్ పైకప్పు కూలిన ఘటనల వంటి అంశాలతో విద్యార్థుల్లో ప్రభుత్వంపై కొంత వ్యతిరేకత ఉన్నప్పటికీ, తప్పుడు వ్యూహాల కారణంగా కాంగ్రెస్ అద్భుతమైన విజయావకాశాన్ని చేజార్చుకుందని పరిశీలకులు విశ్లేషిస్తున్నారు.

---

# దేశంలోనే అతిపెద్ద నెట్‌వర్క్..

టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్, భారతదేశంలో తన క్లౌడ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) మౌలిక సదుపాయాలను భారీగా విస్తరించింది. దేశంలో నానాటికీ పెరుగుతున్న డేటా సెంటర్ల అవసరాలు, ఏఐ వినియోగాన్ని దృష్టిలో ఉంచుకుని హైదరాబాద్‌లో తన నాలుగో క్లౌడ్ రీజియన్‌ను సోమవారం ప్రారంభించింది. 'ఇండియా సౌత్ సెంట్రల్' పేరుతో ఏర్పాటైన ఈ కేంద్రం, కంపెనీ క్లౌడ్ సేవలను మరింత బలోపేతం చేయనుంది.

భారత్‌లో ఇప్పటికే పూణె, చెన్నై, ముంబై నగరాల్లో మైక్రోసాఫ్ట్‌కు క్లౌడ్ రీజియన్లు ఉన్నాయి. హైదరాబాద్ కేంద్రంతో కలిపి దేశంలోనే అతిపెద్ద హైపర్‌స్కేల్ క్లౌడ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను కలిగిన సంస్థగా మైక్రోసాఫ్ట్ నిలిచింది. క్లౌడ్ సామర్థ్యం, ఏఐ మౌలిక సదుపాయాలు, నైపుణ్యాభివృద్ధి కోసం గతంలో ప్రకటించిన 20.5 బిలియన్ డాలర్ల పెట్టుబడి ప్రణాళికలో ఈ విస్తరణ ఒక కీలక భాగం.

ఈ సందర్భంగా మైక్రోసాఫ్ట్ ఇండియా, సౌత్ ఆసియా ప్రెసిడెంట్ పునీత్ చందోక్ మాట్లాడుతూ.. భారతదేశం తన డిజిటల్ పరివర్తన ప్రయాణంలో ఒక కీలకమైన దశలో ఉందని అన్నారు. ప్రపంచంలోనే అత్యధికంగా డేటాను ఉత్పత్తి చేస్తున్న దేశాల్లో ఒకటిగా భారత్ నిలుస్తోందని ఆయన తెలిపారు. "ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ఉత్పత్తి అవుతున్న డేటాలో దాదాపు 20 శాతం భారతదేశం నుంచే వస్తోంది. కానీ ప్రపంచ డేటా సెంటర్ల సామర్థ్యంలో మన దేశ వాటా కేవలం 3 శాతం మాత్రమే. ఈ రెండు సంఖ్యల మధ్య ఉన్న వ్యత్యాసమే ఈ దశాబ్దంలో భారత్‌కు ఎదురయ్యే అతిపెద్ద అవకాశం" అని ఆయన వివరించారు.

ప్రస్తుతం భారతదేశంలో సుమారు 2 గిగావాట్ల డేటా సెంటర్ సామర్థ్యం ఉందని, 2035 నాటికి ఇది 12 నుంచి 14 గిగావాట్లకు పెరుగుతుందని చందోక్ అంచనా వేశారు. వ్యాపారాలు, ప్రభుత్వ విభాగాలు, ఇతర సంస్థలు ప్రయోగాల దశను దాటి ఏఐ అప్లికేషన్లను భారీ స్థాయిలో ఉపయోగించడం మొదలుపెట్టడంతో, ఈ విస్తరణ తప్పనిసరి అని ఆయన పేర్కొన్నారు. ఏఐ సేవలకు ఇప్పటికే బలమైన డిమాండ్ ఉందని, భవిష్యత్ వృద్ధికి అవసరమైన భౌతిక మౌలిక సదుపాయాలను నిర్మించడమే ఇప్పుడు ప్రధాన సవాలని ఆయన స్పష్టం చేశారు. "మనం నిర్మిస్తున్న డిజిటల్ స్కేల్‌కు తగిన భౌతిక స్కేల్ కూడా అవసరం. ఇది మనందరి జాతీయ కర్తవ్యం" అని ఆయన వ్యాఖ్యానించారు.

# సాగునీటి ప్రాజెక్టులకు నిధుల కొరత లేదు

ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలోని నీటిపారుదల ప్రాజెక్టులకు అవసరమైన భూసేకరణ, అటవీ భూముల పరిహారం, ఆర్‌అండ్‌ఆర్ పనులకు అవసరమైన నిధులను పూర్తిస్థాయిలో విడుదల చేసేందుకు ముఖ్యమంత్రి అంగీకరించారని తెలిపారు. 2026–27ఆర్థిక సంవత్సరంలో భూసేకరణకు మొత్తం రూ.6 వేల కోట్ల వరకు నిధులు విడుదల చేయనున్నట్లు మంత్రి తెలిపారు. ఇప్పటికే రూ.1,050కోట్లు, మరోసారి రూ.1,500కోట్లు కలిపి మొత్తం రూ.2,550 కోట్లు విడుదల చేసినట్లు పేర్కొన్నారు. మొత్తం రూ.2,550 కోట్లు విడుదలైన నిధుల్లో అధిక భాగం ఇప్పటికీ అధికారుల ఖాతాల్లోనే ఉండి, లబ్ధిదారులకు చేరకపోవడం ఆందోళనకరమని అన్నారు. జిల్లా కలెక్టర్లు భూసేకరణ లబ్ధిదారులకు పరిహారం చెల్లింపులను వేగవంతం చేయాలని మంత్రి ఆదేశించారు.నిధులు సరిపోకపోయినా, ఇతర కారణాల వల్ల చెల్లింపులు సాధ్యం కాకపోయినా ఆ వివరాలను ప్రభుత్వానికి పంపి అదనపు నిధుల కోసం ప్రతిపాదనలు సమర్పించాలని సూచించారు. విడుదలైన నిధులను అధికారుల వద్ద ఉంచి పనులను పెండింగ్‌లో పెట్టవద్దని స్పష్టం చేశారు. భూసేకరణ పనులకు ప్రత్యేక అధికారులను నియమించి బాధ్యతలు అప్పగించాలని, ఈ అంశాన్ని అత్యంత ప్రాధాన్యతతో తీసుకుని పనులను పూర్తి చేయాలని మంత్రి సూచించారు.నీటిపారుదల శాఖ చీఫ్ ఇంజినీర్లు రెవెన్యూ అధికారులతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ భూసేకరణ పురోగతిని ప్రభుత్వానికి ఎప్పటికప్పుడు తెలియజేయాలని ఆదేశించారు. ఇప్పటికే విడుదలైన రూ.2,550 కోట్లను పూర్తిగా వినియోగించిన అనంతరం అవసరాన్ని బట్టి అదనపు నిధులు విడుదల చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. భూసేకరణ ప్రక్రియలో రైతుల సూచనలు, అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలని మంత్రి అన్నారు. కలెక్టర్లు, ఉన్నతాధికారులు రైతులతో నేరుగా చర్చించి స్నేహపూర్వక వాతావరణంలో భూసేకరణ ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. భూసేకరణ నిబంధనల ప్రకారం జరగాలని, రైతులకు ఎలాంటి అన్యాయం జరగకుండా పరిహారం మార్కెట్ విలువకు సాధ్యమైనంత సమీపంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నీటిపారుదల ప్రాజెక్టుల కోసం ముఖ్యమంత్రి బడ్జెట్‌కు అదనంగా ఇతర వనరుల నుంచి నిధులు సమకూర్చి మంజూరు చేస్తున్నందున అధికారులు ఈ అంశాన్ని అత్యంత ప్రాధాన్యతగా తీసుకుని భూసేకరణ పనులను పూర్తి చేయాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సూచించారు.

# టీచర్ల నిరసనతో శాప్ వద్ద ఉద్రిక్తత

కుప్పం పర్యటనలో ఉన్న ఆయన ఈ ఘటనపై తీవ్రంగా స్పందించారు. రాష్ట్రంలో రౌడీయిజం, అరాచకాలను ఏమాత్రం ఉపేక్షించేది లేదని, అలాంటి చర్యలకు పాల్పడేవారి తోకలు కత్తిరిస్తామని హెచ్చరించారు. గురువులపై దాడులకు దిగడాన్ని ప్రభుత్వం ఎట్టిపరిస్థితుల్లోనూ సహించబోదని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుని తీరుతామని స్పష్టం చేశారు.

### శాప్ కార్యాలయం వద్ద ఏం జరిగింది?

మెగా డీఎస్సీ స్పోర్ట్స్ కోటా నియామకాల్లో అక్రమాలు జరిగాయని ఆరోపిస్తూ వైసీపీ నేతలు కొద్ది రోజులుగా విమర్శలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో, తమ నియామకాలు అత్యంత పారదర్శకంగా జరిగాయని, తమ సర్టిఫికెట్లు, సాధించిన పతకాలు అన్నీ నిజమైనవని స్పష్టం చేసేందుకు స్పోర్ట్స్ కోటాలో ఎంపికైన ఉపాధ్యాయులు సోమవారం విజయవాడలోని శాప్ కార్యాలయానికి చేరుకున్నారు. క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, శాప్ ఛైర్మన్, ఎండీలను కలిసి తమ గోడు వెళ్లబుచ్చుకోవాలని, వినతిపత్రం సమర్పించాలని వారు భావించారు. అయితే, అదే సమయంలో వైసీపీ నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో శాప్ కార్యాలయం వద్దకు చేరుకుని నిరసనకు దిగారు. డీఎస్సీ నియామకాల్లో అక్రమాలు జరిగాయంటూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. దీంతో అక్కడే ఉన్న ఉపాధ్యాయులు కూడా తమకు న్యాయం చేయాలని, తమపై నిరాధార ఆరోపణలు మానుకోవాలని ప్రతి నినాదాలు ప్రారంభించారు. ఈ క్రమంలో ఇరువర్గాల మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. పోటాపోటీ నినాదాలతో ఆ ప్రాంతంలో వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు రంగప్రవేశం చేయాల్సి వచ్చింది.

### వైసీపీపై నిప్పులు చెరిగిన సీఎం చంద్రబాబు

వైసీపీ రోజురోజుకూ మరింత దూకుడుగా, అరాచకంగా వ్యవహరిస్తోందని చంద్రబాబు మండిపడ్డారు. "విజయవాడలో గురువుల మీద రౌడీలు దాడులు చేస్తున్నారు. దీన్ని చూస్తూ ప్రభుత్వం నిశ్శబ్దంగా ఉండదు. ఇలాంటి చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం" అని ఆయన అన్నారు. విజయవాడలో సాక్షి రిపోర్టర్ ప్రమేయంతో ఒక ఉపాధ్యాయుడిపై జరిగిందని, వైసీపీ తీరు అత్యంత దారుణంగా ఉందని విమర్శించారు. సమస్యలుంటే చట్టపరంగా న్యాయస్థానాలను ఆశ్రయించవచ్చని, అంతేకానీ భౌతిక దాడులకు పాల్పడటం, ఉపాధ్యాయులపై రౌడీలను ఉసిగొల్పడం ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదని హితవు పలికారు. గత ప్రభుత్వంలోనూ ఇదే విధంగా రౌడీయిజం, అరాచకాలతో పాలన సాగిందని, కుప్పంలో తనను సైతం అడ్డుకునే ప్రయత్నం చేశారని గుర్తుచేశారు. స్పోర్ట్స్ కోటా నియామకాలపై ప్రతిపక్షానికి దమ్ముంటే ఆధారాలతో అసెంబ్లీకి రావాలని, అక్కడ తమ వద్ద ఉన్న ఆధారాలతో వారి నోరు మూయిస్తామని సవాల్ విసిరారు. క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సైతం ఈ ఘటనను తీవ్రంగా ఖండించారు. ఈ పరిణామాలతో రాష్ట్ర రాజకీయాలు మరింత వేడెక్కాయి.

# వైసీపీ ఆందోళన నిరసన కాదు.. అరాచకం: బుద్ధా వెంకన్న

- వైసీపీ నిరసన కార్యక్రమం ప్రజాస్వామ్యబద్ధం కాదన్న బుద్ధా వెంకన్న
- డీఎస్సీ ప్రక్రియపై జగన్ విషప్రచారం చేస్తున్నారని మండిపాటు

విజయవాడలో వైసీపీ చేపట్టిన నిరసన కార్యక్రమం ప్రజాస్వామ్యబద్ధమైన ఆందోళన ఎంతమాత్రం కాదని, అది నగరంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే అరాచక చర్య మాత్రమేనని టీడీపీ జాతీయ ఉపాధ్యక్షుడు బుద్ధా వెంకన్న మండిపడ్డారు. పారదర్శకంగా నిర్వహించిన మెగా డీఎస్సీ నియామక ప్రక్రియపై వైసీపీ అధినేత జగన్ ప్రజల్లో కావాలని విషప్రచారం చేస్తున్నారని, అయితే ఆయన అబద్ధాలను నమ్మే స్థితిలో రాష్ట్ర ప్రజలు లేరని స్పష్టం చేశారు. ఎటువంటి పక్షపాతానికి తావులేకుండా అర్హులైన అభ్యర్థులకు ఉద్యోగాలు కల్పించడమే తమ కూటమి ప్రభుత్వ ధ్యేయమని తేల్చిచెప్పారు. ప్రత్యేకించి స్పోర్ట్స్ కోటా కింద అర్హత సాధించిన క్రీడాకారులకు పారదర్శకంగా డీఎస్సీ ఉద్యోగాలు దక్కడంతో నిరుద్యోగ యువత ఎంతో ఆనందంతో ఉందని బుద్ధా వెంకన్న తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నిరుద్యోగ యువత భద్రతకు, ఉపాధి కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తుంటే, అర్హులైన క్రీడాకారులకు న్యాయం జరగడాన్ని కూడా వైసీపీ నేతలు జీర్ణించుకోలేకపోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యా, ఉద్యోగ రంగాల్లో సంచలనాత్మక మార్పులు తీసుకొస్తూ యువతకు మెరుగైన భవిష్యత్తును అందిస్తున్న మంత్రి నారా లోకేశ్ పై ఉన్న రాజకీయ అసూయతోనే వైసీపీ ఇలాంటి దిగజారుడు రాజకీయాలకు ఒడిగడుతోందని, ప్రభుత్వంపై బురదజల్లే కుట్రలను ప్రజలే స్వయంగా తిప్పికొడతారని హెచ్చరించారు.



# చైనాకు భారత ఎగుమతులు జోరు.. 40 శాతం వృద్ధి!

(మొదటి పేజీ తరువాయి)

భారత్ నుంచి చైనాకు ఎగుమతులు అనూహ్యంగా వృద్ధి చెందుతున్నాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి ఐదు నెలల్లో (ఏప్రిల్–ఆగస్టు) చైనాకు భారత ఎగుమతులు సుమారు 40 శాతం మేర పెరిగాయి. ముఖ్యంగా 'మేడ్ ఇన్ ఇండియా' ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తులు ఈ వృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. అయినప్పటికీ, ఇరు దేశాల మధ్య వాణిజ్య లోటు ఇప్పటికీ చైనాకు అనుకూలంగా కొనసాగుతోంది. గత ఆర్థిక సంవత్సరంలో చైనాకు భారత ఎలక్ట్రానిక్స్ ఎగుమతులు మూడు రెట్లు పెరిగి 3.18 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. స్మార్ట్‌ఫోన్లు, ప్రింటెడ్ సర్క్యూట్ బోర్డులు, డిస్‌ప్లే మాడ్యూల్స్ వంటివి వీటిలో ప్రధానమైనవి. ఈ ఆర్థిక సంవత్సరం ఏప్రిల్–ఆగస్టు మధ్య కాలంలోనూ ఎలక్ట్రానిక్స్ ఎగుమతులు 15 శాతానికి పైగా పెరిగాయి. ఇదే సమయంలో ఇంజినీరింగ్ వస్తువుల ఎగుమతులు సైతం 21 శాతం మేర వృద్ధిని నమోదు చేశాయి. అంతర్జాతీయంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), డేటా సెంటర్ల కోసం అత్యాధునిక పరికరాలకు డిమాండ్ పెరగడమే ఈ వృద్ధికి ప్రధాన కారణమని పరిశ్రమ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. "ప్రపంచంలోనే అత్యంత పోటీతత్వంతో కూడిన సరఫరా వ్యవస్థలో భారత తయారీ రంగం తన విశ్వసనీయతను చాటుకుంటోంది" అని ఇండియన్ సెల్యులార్ అండ్ ఎలక్ట్రానిక్స్ అసోసియేషన్ ఛైర్మన్ పంకజ్ మోహింద్రూ పేర్కొన్నారు. అయితే, ఈ వృద్ధి స్వల్ప స్థాయి నుంచి ప్రారంభమవడంతో చైనాతో నెలకొన్న భారీ వాణిజ్య లోటుపై చెప్పుకోదగ్గ ప్రభావం చూపలేదు. గత ఆర్థిక సంవత్సరంలో చైనా నుంచి భారత్ దిగుమతులు 131.6 బిలియన్ డాలర్లుగా నమోదయ్యాయి. ప్రస్తుతం భారత ఎగుమతులకు అమెరికానే అతిపెద్ద మార్కెట్‌గా కొనసాగుతోంది.

# 31 చిత్రాలపై కేంద్రం ఆంక్షలు

(మొదటి పేజీ తరువాయి)

చిత్రాలకు సెన్సార్ మినహాయింపు ఇచ్చేందుకు కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ నిరాకరించడం వివాదానికి దారితీసింది. ఈ నిర్ణయాన్ని కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్ తీవ్రంగా తప్పుబట్టారు. ఇది భావప్రకటనా స్వేచ్ఛపై జరుగుతున్న దాడి అని ఆయన అభివర్ణించారు. ఈ అంశంపై కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్‌కు 'ఎక్స్' వేదికగా శశిథరూర్ ఒక విజ్ఞప్తి చేశారు. అధికారుల నిర్ణయాన్ని పక్కనపెట్టి, సదరు చిత్రాలకు తక్షణమే అనుమతులు మంజూరు చేయాలని కోరారు. ఇటువంటి చర్యల వల్ల అంతర్జాతీయ స్థాయిలో సృజనాత్మక కళాకారులు, చిత్రనిర్మాతల దృష్టిలో భారత ప్రతిష్ఠ మసకబారుతుందని ఆయన హెచ్చరించారు. తిరువనంతపురంలో సెప్టెంబర్ 25 నుంచి 30 వరకు ఈ ఫెస్టివల్ జరగనుంది. నిర్వాహకులైన కేరళ రాష్ట్ర చలనచిత్ర అకాడమీ మొత్తం 347 చిత్రాలను పరిశీలన కోసం పంపగా, కేంద్రం 31 చిత్రాలకు మినహాయింపును నిలిపివేసింది. వీటిలో రాజకీయ అసమ్మతి, కుల వివక్ష, గాజా సంక్షోభం, ఇరాన్ నిరసనలు వంటి అంశాల నేపథ్యంగా రూపొందించిన చిత్రాలు ఉన్నాయి. తిరస్కరించిన వాటిలో అట్టప్పాడి గిరిజనుల జీవితంపై తీసిన 'గ్లోబ్' అనే మలయాళ చిత్రం కూడా ఉండటం గమనార్హం. కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయం చలనచిత్ర ఉత్సవాల నిర్వహణ స్వేచ్ఛను హరించడమేనని కేరళ సాంస్కృతిక శాఖ మంత్రి పి.సి. విష్ణునాథ్ విమర్శించారు. మరోవైపు, చలనచిత్ర అకాడమీ ఈ నిర్ణయాన్ని పునఃసమీక్షించాలని కేంద్రాన్ని అభ్యర్థించింది. ఇప్పటికే జ్యూరీ సభ్యులు, చిత్రనిర్మాతలు ప్రయాణ ఏర్పాట్లు చేసుకున్నారని, స్క్రీనింగ్ ఫీజులు కూడా చెల్లించామని అకాడమీ స్పష్టం చేసింది. ఈ ఆకస్మిక నిర్ణయం వల్ల ఫెస్టివల్ షెడ్యూల్ అస్తవ్యస్తమయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేసింది.

# మాజీ మావోయిస్టుల కొత్త పార్టీ!

(మొదటి పేజీ తరువాయి)

లంకా పాపిరెడ్డి (లచ్చన్న), అడ్వొకేట్ బల్ల రవీంద్రనాథ్, గురిజాల రవీందర్‌రావులతో పాటు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు చెందిన అభ్యుదయవాదులు, పౌరహక్కుల ఉద్యమకారులు ఇందులో కీలక పాత్ర పోషించనున్నారు. అయితే, ఆపరేషన్ కగార్ అనంతర పరిణామాల్లో బయటకు వచ్చిన దేవ్‌జీ–సంగ్రామ్ లేదా సోనూ–ఆశన్న వర్గాలు ఈ పార్టీ నిర్మాణంలో భాగస్వాములు కావడం లేదని తెలుస్తోంది. పార్లమెంటరీ ప్రజాస్వామ్య విధానంలోకి అడుగుపెడుతున్న ఈ కొత్త పార్టీ, త్వరలో జరగనున్న వరంగల్–ఖమ్మం–నల్లగొండ... హైదరాబాద్–రంగారెడ్డి–మహబూబ్‌నగర్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాల్లో పోటీ చేసేందుకు సిద్ధమవుతోంది. భారీ ప్రాజెక్టులు, జీడీపీ గణాంకాలే అభివృద్ధి కాదని, సామాన్యులకు ఉచిత విద్య, వైద్యం, యువతకు ఉపాధి, ప్రశ్నించే స్వేచ్ఛే అసలైన అభివృద్ధి ప్రామాణికాలని తమ విధానపత్రంలో పొందుపరచనున్నారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడి పుష్కర కాలమైనా ప్రజా సమస్యలు తీరలేదన్న అభిప్రాయంతో ఉన్న ఈ బృందం, త్వరలోనే కేంద్ర ఎన్నికల కమిషన్‌కు పార్టీ నమోదు కోసం అధికారికంగా దరఖాస్తు చేయనుంది.

# రాయదుర్గంలో పేదలకు ఇళ్ల భరోసా

(మొదటి పేజీ తరువాయి)

'ఇందిరమ్మ టవర్స్' నిర్మాణానికి తెలంగాణ రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సోమవారం శంకుస్థాపన చేశారు. మల్కంచెరువు వెనుక భాగంలో 2.85 ఎకరాల విస్తీర్ణంలో ఈ టవర్స్‌ల నిర్మాణాన్ని చేపట్టనున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు లబ్ధిదారులకు ఆయన ఇళ్ల కేటాయింపు పత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, అర్హులైన పేదలందరికీ ఇళ్లు అందేవరకు ఈ పథకం దశలవారీగా నిరంతరాయంగా కొనసాగుతుందని హామీ ఇచ్చారు. క్యూర్ పరిధిలోని ప్రతి నియోజకవర్గంలో లక్ష ఇళ్లను నిర్మించి తీరుతామని ఆయన స్పష్టం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు పేదల సంక్షేమాన్ని విస్మరించి, ఇప్పుడు మొసలి కన్నీరు కారుస్తోందని విమర్శించారు. నగరానికి దూరంగా, నివాసయోగ్యం కాని ప్రాంతాల్లో గత ప్రభుత్వం ఇళ్లను నిర్మిస్తే, తమ ప్రభుత్వం అత్యంత విలువైన ప్రాంతాల్లోనే పేదలకు గృహవసతి కల్పిస్తోందని పేర్కొన్నారు. రాజకీయ పార్టీలతో సంబంధం లేకుండా, కేవలం పేదరికాన్నే ప్రామాణికంగా తీసుకుని ఇళ్లను కేటాయిస్తున్నామని తెలిపారు. రాబోయే నెల రోజుల్లో ప్రతి నియోజకవర్గంలో ఇందిరమ్మ టవర్స్ నిర్మాణం పనులు ప్రారంభిస్తామని ఈ సందర్భంగా ప్రకటించారు. విచారణలో అనర్హులుగా తేలిన ఎల్3 కేటగిరీ లబ్ధిదారుల విషయంలోనూ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని మంత్రి వెల్లడించారు. ఇప్పటికే నిర్మాణం ప్రారంభించిన వారికి ప్రత్యేక అనుమతులు మంజూరు చేస్తామని, బేస్‌మెంట్ పూర్తి చేసిన ఇళ్లకు నిధులు విడుదల చేస్తామని చెప్పారు. అయితే, ఇళ్లు మంజూరై ఉండి, ఇప్పటి వరకు నిర్మాణం ప్రారంభించని అనర్హుల కేటాయింపులను రద్దు చేస్తామని, ఆ స్థానంలో అర్హులైన ఇతరులకు అవకాశం కల్పిస్తామని ఆయన స్పష్టం చేశారు.

# పిడుగు పడి ఇద్దరు కూలీలు మృతి



పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ : ఓర్వకల్లు మండలం, ఉప్పలపాడు గ్రామంలో పిడుగుపాటుకు గురై ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు కూలీలు అక్కడికక్కడే మృతి చెందారు. మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఉప్పలపాడు గ్రామంలోని టమాటా తోటలో కూలీ పనులు చేస్తుండగా అకస్మాత్తుగా వర్షంతో కూడిన పిడుగు పడింది. ఈ ప్రమాదంలో తోటలో పనిచేస్తున్న ఒకే కుటుంబానికి చెందిన ముర్తుజా బీ (64), పింజరి బీబీ (56) అనే ఇద్దరు మహిళా కూలీలు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోవడంతో ఆ కుటుంబంలో తీవ్ర సోకం అలముకుంది. ఇదే ఘటనలో రియాజ్ అనే యువకుడు తీవ్రంగా గాయపడటంతో ఆయనను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఈ దుర్ఘటనతో ఉప్పలపాడు గ్రామంలో తీవ్ర విషాదఛాయలు అలముకున్నాయి.

# మహానందిలో ఉచిత వైద్య శిబిరం

మహానంది, పల్లె వెలుగు  మహానంది గ్రామంలోని ఈశ్వర్ నగర్ కాలనీలో అటవీశాఖ




ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. సోమవారం డీఎఫ్ఓ చైతన్య కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు  డిఆర్ఓ హైమావతి ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. డాక్టర్ చెక్కుల సాయికుమార్ ప్రజలకు వైద్య పరీక్షలను, రక్త పరీక్షలను నిర్వహించారు అవసరమైన వారికి ఉచితంగా మందులను అందజేశారు. డిఆర్ఓ మాట్లాడుతూ.. అటవీ శాఖ ఆధ్వర్యంలో అడవిని ఆనుకొని ఉన్న గ్రామాలలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామన్నారు. మహానంది మండలంలోని అన్ని గ్రామాలలో ఈ వైద్య శిబిరం జరుగుతుందని ప్రజలు సద్వినియోగ పరచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ ఎస్ ఓ లు రామకృష్ణ తేజ, ఎఫ్ బి ఓ పరమేశ్వరి ప్రతాప్ పాల్గొన్నారు.

# వృత్తి విద్య ఎంతో ఉపయోగం: ప్రిన్సిపాల్

మహానంది, పల్లె వెలుగు  ఉన్నత విద్యలో ప్రవేశించే సమయంలో పాఠశాలలో నేర్చుకునే






వృత్తి విద్యాకోర్సులు ఎంతగానో ఉపయోగపడతాయని తిమ్మాపురం ఆంధ్రప్రదేశ్ ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ కే. లక్ష్మణరావు అన్నారు. సోమవారం మహానంది మండలం గాజులపల్లెగ్రామ సమీపంలోని ఆక్సిరిచ్ వాటర్ ప్లాంట్ ను విద్యార్థులు సందర్శించారు. ఆయన మాట్లాడుతూ..పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులకు వృత్తి విద్యలో మెలకువలు నేర్పించేందుకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు.వృత్తి విద్య విద్యార్థులకు భవిష్యత్తులో ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు.కంప్యూటర్స్, ఎలక్ష?ట్రనిక్స్, అపెరల్, ఆటోమొబైల్, బ్యాంకింగ్, రిటైల్, ఆహార ఉత్పత్తుల తయారీలో శిక్షణ ఇస్తున్నారన్నారు. మోడల్ స్కూల్లో చదువుతున్న 9, 10,వ తరగతి ఇంటర్  విద్యార్థులను మెరుగు పరిచేందుకు వృత్తి విద్యను  నేర్పించడం జరుగుతుందని తెలిపారు.. ఈ విద్యార్థులకు ఒకేషనల్ విద్యార్థుల కొరకు దసరా సెలవుల్లో సమగ్ర శిక్ష న లో భాగంగా 10 రోజులు ఇంటర్ షిప్ కార్యక్రమం ఉంటుందని  తెలిపారు. శిక్షణ పూర్తి చేసిన విద్యార్థులకు ప్రిన్సిపాల్ చేతుల మీదుగా సర్టిఫికెట్స్ ను అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజశేఖర్, సోనీ, శ్రీకళ, సర్వయ్య, తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికలపై టీడీపీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించిన..

## ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి..




పాణ్యం సెప్టెంబర్ 21 పల్లె వెలుగు : రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో సోమవారం పాణ్యం మండలంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలతో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు.నియోజకవర్గ ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి, నందికొట్కూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ గౌరు వెంకట్ రెడ్డి సమావేశంలో పాల్గొని స్థానిక ఎన్నికల అంశాలపై నాయకులతో చర్చించారు.మండలాలు, గ్రామాల వారీగా పార్టీ పరిస్థితి, స్థానిక సమస్యలు,ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన అంశాలపై నాయకుల నుంచి వివరాలు తీసుకున్నారు.క్షేత్రస్థాయిలో నాయకులు,కార్యకర్తల సమన్వయం,ప్రజలతో నిరంతరం మమేకం కావడం వంటి అంశాలపై సమావేశంలో చర్చ జరిగినట్లు తెలిసింది.ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియకు సంబంధించి రాష్ట్ర ఎన్నికల సంఘం కసరత్తు కొనసాగుతున్న నేపథ్యంలో రాజకీయ పార్టీలు కూడా తమ శ్రేణులను సన్నద్ధం చేస్తున్నాయి.ఈ సమావేశంలో మండల కన్వీనర్ జయరాం రెడ్డి, ఎంపీటీసీలు భాస్కర్ రెడ్డి,రంగా రమేష్ ఇతర మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సమాజ సంస్కరణకు గురజాడ రచనలు చిరస్థాయి స్ఫూర్తి.

● గురజాడ ఆశయాలను ఆచరణలో పెడదాం - ప్రజాసేవలో నిస్వార్థంగా పనిచేద్దాం. ● తరతరాలకు స్ఫూర్తినిచ్చే మహాకవి గురజాడ - ఘనంగా 164వ జయంతి వేడుకలు. ● జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. మహాకవి గురజాడ వెంకట అప్పారావు సాహిత్యం నేటికీ సమాజంలో చైతన్యం, సంస్కరణలకు స్ఫూర్తినిస్తోందని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అన్నారు. గురజాడ అప్పారావు 164వ జయంతి సందర్భంగా సోమవారం నంద్యాల కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్‌లో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, గురజాడ రచనలు భవిష్యత్ తరాలకు మార్గదర్శకంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. గురజాడ రచించిన 'కన్యాశుల్కం', 'పుత్తడి బొమ్మ పూర్ణమ్మ' వంటి రచనలు బాల్య వివాహాలు, సామాజిక రుగ్మతలు, మహిళల సమస్యలపై ప్రజల్లో చైతన్యం కలిగించాయని కలెక్టర్ తెలిపారు. విజయనగరం జిల్లాతో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ, అక్కడ గురజాడ 150వ జయంతి వేడుకలను మూడు రోజుల పాటు నిర్వహించే అవకాశం తనకు లభించిందన్నారు.



గురజాడపై సేకరించిన సమాచారంతో కవులు, రచయితల వ్యాసాలతో పుస్తకాలను రూపొందించి గ్రంథాలయాలకు అందించిన విషయాన్ని గుర్తుచేశారు.
'దేశమును ప్రేమించుమన్నా' గేయంలోని సందేశం నేటికీ ఎంతో ప్రాసంగికమని, ముఖ్యంగా ముందుకు సాగాలనే గురజాడ ఆశయం పరిపాలనలోనూ స్ఫూర్తిదాయకమని కలెక్టర్ అన్నారు. గతంలో పనులు జరగలేదని నిరుత్సాహపడకుండా, అనుభవాలను పాఠాలుగా తీసుకుని ప్రజలకు మెరుగైన సేవలు అందించే దిశగా ముందుకు సాగాలని సూచించారు.
ప్రభుత్వ ఉద్యోగులు ఎలాంటి స్వార్థం లేకుండా ప్రజాసేవే ప్రధాన ధ్యేయంగా నిస్వార్థంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్, డిఆర్ఓ రామునాయక్, జిల్లాధికారులు, సిబ్బంది పాల్గొని గురజాడ అప్పారావుకు ఘనంగా నివాళు లర్పించారు.

# డి ఎమ్ జె ఎ సేవలు అవసరం.

-కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు .



పల్లె వెలుగు శ్రీకాకుళం . దేశవ్యాప్తంగా, తెలుగు రాష్ట్రాల్లో క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న డిజిటల్ మీడియా జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ, సంక్షేమమే లక్ష్యంగా ఏర్పాటైన డిజిటల్ మీడియా జర్నలిస్ట్స్ అసోసియేషన్ (డి ఎం జె ఏ) అధికారిక లోగోను కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నేషనల్ ప్రెసిడెంట్ వేలూరి శివకుమార్, జాతీయ ప్రధాన కార్యదర్శి గొండ్యాల దుర్గాప్రసాద్ ,ఏపీ ప్రెసిడెంట్ డాక్టర్ డాక్టర్ బాడాన దేవభూషణరావు, జాయింట్ సెక్రటరీ జనరల్ వై. గాయత్రి రెడ్డి పాల్గొని కేంద్ర మంత్రితో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. డిజిటల్ మీడియా ఎదుర్కొంటున్న ప్రస్తుత పరిస్థితులు, ఫీల్డ్ రిపోర్టర్ల సమస్యలు, అసోసియేషన్ భవిష్యత్ కార్యాచరణను కేంద్ర మంత్రికి వివరించారు. ఈ వివరాలను సావధానంగా విన్న కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు స్పందిస్తూ, క్షేత్రస్థాయిలో కష్టపడే డిజిటల్ వర్కింగ్ జర్నలిస్టులకు ప్రభుత్వం తరపున ప్రోత్సాహం కల్పిస్తామని బరోసా ఇచ్చారు..
అనంతరం జాతీయ అద్యక్షులు వేలూరి శివకుమార్ మాట్లాడుతూ, డిజిటల్ జర్నలిజంలో పారదర్శకత, బాధ్యతను పెంపొందించేందుకు సంస్థను కేంద్ర కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ (ఎంసీఏ) వద్ద సెక్షన్ 8(1) కింద లైసెన్స్ నెం. 164827, రిజిస్ట్రేషన్ నెం. యు88900 టీ ఎస్ 2025 ఎన్ పి ఎల్ 194539 తో అధికారికంగా నమోదు చేసినట్లు తెలిపారు. కేంద్ర సమాచార ప్రసార శాఖ (ఎం ఐ బి) గుర్తింపు పొందిన వర్కింగ్ జర్నలిస్ట్ మీడియా కౌన్సిల్ (డబ్ల్యూ జెఎంసి) సెల్ఫ్-రెగ్యులేటరీ బాడీ నిబంధనలు, ఐటీ రూల్స్ 2021 ఎథిక్స్ కోడ్‌ను అసోసియేషన్ ఖచ్చితంగా అమలు చేస్తోందని పేర్కొన్నారు.
నకిలీ ఐడీ కార్డులను పూర్తిగా అరికట్టేందుకు ఋఋఋ.ఎఏయిఋ.శీతీస్త్ర పోర్టల్ ద్వారా డైనమిక్ క్యూఆర్ కోడ్ ( క్యూఆర్ కోడ్) ఆధారిత ఐడీ కార్డుల వ్యవస్థను తీసుకొచ్చినట్లు వెల్లడించారు. అర్హులైన జర్నలిస్టులకు ప్రమాద బీమా, రైల్వే, బస్సు పాసులు, అక్రిడిటేషన్లలో న్యాయమైన ప్రాధాన్యత కల్పించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వద్ద గళం విప్పుతామని నేతలు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ముఖ్య ప్రతినిధులు, సభ్యులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 25 న జిల్లావ్యాప్తంగా జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో  ఆర్




సెప్టెంబర్ 25వ తేదీన జిల్లావ్యాప్తంగా జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ రాజ కుమారి గణియా తెలిపారు.
సోమవారం ఉదయం పీ జీ ఆర్ఎస్ (పి జి ఆర్ ఎస్) హాలు నందు జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సం పై జిల్లా కలెక్టర్ రాజ కుమారి గణియా జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శారదా బాయి, జిల్లా అధికారులతో కలిసి సమీక్షించారు.
జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. పిల్లల సమగ్ర శారీరక, మానసిక ఎదుగుదలకు, ఆరోగ్యకరమైన బాల్యానికి నులిపురుగుల నివారణ ముఖ్యమైందనీ,ఈ కార్యక్రమం విజయవంతంగా అమలు చేసేందుకు ఐదు ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పని చేయాలన్నారు. వైద్య ఆరోగ్య శాఖ, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ, పాఠశాల విద్యా శాఖ, మున్సిపల్ పరిపాలన శాఖ, పంచాయతీ రాజ్ శాఖ, సంబంధిత శాఖల అధికారులు సిబ్బంది క్షేత్రస్థాయిలో సమన్వయం చేసుకుని అర్హులైన పిల్లలందరికీ నులిపురుగుల నివారణ మాత్రలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.
జిల్లాలోని 4613 పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, జూనియర్ కళాశాలలు డిగ్రీ కళాశాల పరిధిలోని సుమారు 4,46400 మంది పిల్లలు విద్యార్థులకు నివారణ మాత్రలు అందించడమే కార్యక్రమం యొక్క ప్రధాన లక్ష్యమని అన్నారు.
1 నుంచి 2 సంవత్సరాల పిల్లలకు 200 మి.గ్రా. సగం మాత్రను బాగా పొడి చేసి, నీటిలో కలిపి తాగించాలి. 2 నుంచి 19 సంవత్సరాల పిల్లలకు 400 మి.గ్రా. నమిలి మింగేలా చూడాలన్నారు. ఖాళీ కడుపుతో కాకుండా భోజనం చేసిన తర్వాత మాత్రమే మాత్రలు వేసుకునేలా చూడాలన్నారు.
నులు పురుగులు నివారణ మాత్రమే తీసుకోవడంతోపాటు పిల్లలకు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించేలా వారికి అవగాహన కల్పించాలని అన్నారు. ఆయా విద్యా సంస్థలు పంపిణీ చేసిన మాత్రల వివరాలను ఏఎన్ఎం, ఎంపీడీవో లాగిన్ లో కచ్చితంగా నమోదు చేయాలని తెలిపారు. వైద్య సిబ్బంది, ఉపాధ్యాయులు లేదా అంగన్‌వాడీ కార్యకర్తల ప్రత్యక్ష పర్యవేక్షణలోనే పిల్లలకు అక్కడికక్కడే మాత్రలు వేయించాలన్నారు. మాత్రలు తీసుకున్న అనంతరం పిల్లల ఆరోగ్య పరిస్థితిని పర్యవేక్షించేందుకు అవసరమైన వైద్య సిబ్బంది, వైద్య పరీక్షల సౌకర్యాలు అందుబాటులో ఉండాలని అన్నారు. ఆల్బెండజోల్ మాత్రలు సాధారణంగా సురక్షితంగా ఉపయోగించబడుతున్నప్పటికీ, నులిపురుగుల భారం ఎక్కువగా ఉన్న కొంతమంది పిల్లల్లో మాత్ర తీసుకున్న అనంతరం స్వల్పంగా వికారం, కడుపునొప్పి లేదా వాంతులు వంటి అసౌకర్యాలు కనిపించే అవకాశం ఉందని తెలిపారు. అలాంటి సందర్భాల్లో భయపడకుండా వెంటనే అక్కడి వైద్య సిబ్బందినీ సంప్రదించాలన్నారు. నులిపురుగుల నివారణ ద్వారా పిల్లల్లో రక్తహీనతను తగ్గించడంతో పాటు పోషకాహార స్థితి, ఏకాగ్రత మరియు ఆరోగ్యకరమైన శారీరక ఎదుగుదలకు తోడ్పడుతుందని అధికారులు తెలిపారు. కావున తల్లిదండ్రులు తమ పిల్లలకు సెప్టెంబర్ 25న నులిపురుగుల నివారణ మాత్రలు అందేలా పూర్తి సహకారం అందించాలన్నారు. స్పెషల్ ఆఫీసర్లు క్షేత్రస్థాయి అధికారులు కార్యక్రమాన్ని ప్రత్యేకంగా పర్యవేక్షించాలని మధ్యాహ్న భోజనం సమయంలో స్వయంగా పాల్గొని పిల్లలందరికీ నులు పురుగుల నివారణ మాత్రలు అందేలా చూడాలని తెలిపారు. కావున జిల్లాలో 1 నుంచి 19 సంవత్సరాల వయస్సు గల అర్హులైన పిల్లలందరికీ మాత్రలు అందేలా సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు.
ఈ కార్యక్రమం అనంతరం జిల్లా కలెక్టర్ జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం పోస్టర్ను? ఆవిష్కరించారు.

# పోలీసు వ్యవస్థలో ఖాళీగా ఉన్న 11వేల ఎస్సై కానిస్టేబుల్ పోస్టులను భర్తీ చేయాలి ఏఐవైఎఫ్.

పల్లె వెలుగు నంద్యాల రూరల్. ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర కల్పించడానికి తక్షణమే ప్రభుత్వం శ్రీకారం




పిలుపులో భాగంగా నంద్యాలలో నీ పద్మావతి నగర్ సర్కిల్ఆందోళన నిర్వహించి తదుపరి పి జి ఆర్ ఎస్ లో డిఆర్ఓ రామ్ నాయక్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.
ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి జి నాగరాముడు మాట్లాడుతూ
పోలీస్ శాఖలో 11 వేల పోస్టులు ఖాళీగా ఉంటే 2050 పోస్టు విడుదల చేయడం ప్రభుత్వం కరెక్టు కాదని కావున తక్షణమే రీ నోటిఫికేషన్ విడుదల చేసి అర్హులైన అభ్యర్థులందరికీ ఉద్యోగాలు చుట్టాలని వారు కోరారుఅదేవిధంగా
అర్హులైన పోలీస్ శాఖలో అభ్యర్థుల వయో పరిమితిని 5 ఏళ్లకు పెంచాలి
పోలీసులకు పని భారం తగ్గించాలని వాటికి ప్రభుత్వం కృషి చేయాలని వారు తెలిపారు. అయితే సంవత్సరాల తరబడి కోచింగ్ సెంటర్లో ఫీజులు ఖర్చు ఉద్యోగం తమ జీవితం లక్ష్యంగా భావించి యువత నోటిఫికేషన్ ఎదురుచూస్తున్న తరుణంలో వారి ఆశలను నిరుస్తాహపరుస్తూ 2050 పోస్టులు వదలడం సమంజసంగా లేదని, కావున నిరుద్యోగ యువత దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం పోలీస్ శాఖలో ఖాళీగా ఉన్న 11 వేల పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేసి కలలు కన్నా నిరుద్యోగ యువతకు ఆదర్శంగా ఈ ప్రభుత్వం నిలవాలని కోరారు . పోలీసు వ్యవస్థ అనేది ప్రభుత్వ నడిపే దానికి బలమైన సమస్త కనుక లా అండ్ వ్యవస్థ బాగుండాలంటే ప్రజలు ఎటువంటి ఇబ్బందులు పడకూడదని తెలిపారు . పోలీస్ వ్యవస్థ తక్షణమే ఈ నోటిఫికేషన్ విడుదల చేసి వాటితో పాటుగా ఈ పోస్టులకుఅర్హులైన నిరుద్యోగులకు వయోపరిమితిని ఐదు సంవత్సరాలు పెంచాలని, నిరుద్యోగ వ్యవస్థకు ఈ ప్రభుత్వం అండగా ఉండాలని లేని పక్షాన ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో కలిసొచ్చి నిరుద్యోగులు అందర్నీ కలుపుకొనీ ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అన్నారు . అదేవిధంగా ఎలక్షన్ నోటిఫికేషన్ కంటే ముందుగానే పెండింగ్లో ఉన్న పోలీసు నోటిఫికేషన్లను విడుదల చేయాలని లేని పక్షంలో కలిసిచ్చే నిరుద్యోగుల కలుపుకొని అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాలను కూడా చేపడతామని తెలియజేయడం జరిగింది.
ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు ఉదయ్ ,శ్రీకాంత్ ,బన్నీ, చరణ్ రాజేష్ మధు తదితరులు పాల్గొనడం జరిగింది.

# ప్రభుత్వ నిబంధనలు వ్యతిరేకంగా నిర్వహిస్తున్న,,

● టాపర్ కోచింగ్ సెంటర్ ని సిజ్ చేయాలి,, ● గ్రీవెన్స్ లో ఎమ్మార్వో శ్రీనివాసులు కి వినతి అందజేసిన ,, ● ఆర్ పి ఎస్ ఎఫ్, పి ఆర్ ఎస్ వై ఎఫ్ నాయకులు,,

ఎమ్మిగనూరు పల్లె వెలుగు సెప్టెంబర్ 21 ఎమ్మిగనూరు పట్టణంలో ప్రభుత్వ నిబంధనలు వ్యతిరేకంగా నిర్వహిస్తున్న టాపర్ కోచింగ్ సెంటర్ ని సీజ్ చేయాలని గ్రీవెన్స్ లో ఎమ్మార్వో శ్రీనివాసులు గారికి ఆర్పీఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి షాహిద్ అఫ్రిది పి ఆర్ ఎస్ వై ఎఫ్ జిల్లా కన్వీనర్ రఘునాథ్ లు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధన వ్యతిరేకంగా పాఠశాల లలో ఉండాల్సిన విద్యార్థులు కోచింగ్ సెంటర్ లో పెట్టుకుని పిల్లలు ను మానసిక ఒత్తిడి గురి చేస్తున్నారని అలాగే విద్యార్థులను ఉదయం నుంచే రాత్రి వరకు గురుకుల నవోదయ కోచింగ్ పేరిట ఇబ్బంది



పెడుతున్నారని. అలాగే ఒక్కొక విద్యార్థి నుంచి 60 వేల నుంచి 70 వేల వరకు ఫీజులు వసూలు చేస్తున్నారని వారు ఆరోపించారు టాపర్ కోచింగ్ సెంటర్ లో ఉన్న విద్యార్థులను విచారణ చేసి వారు ఏ స్కూల్లో చదువుతున్నారో ఆ స్కూల్ యాజమాన్యం పైన అలాగే బోగస్ అటెండెన్స్ వేస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయులపై కూడా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు స్పందించి టాపర్ కోచింగ్ సెంటర్ ను సిజ్ చేసి విద్యార్థులను పాఠశాలలకు వెళ్లే విధంగా చొరవ చూపాలని వారన్నారు అనంతరం ఎమ్మార్వో గారు సానుకూలంగా స్పందించి త్వరలో ఆ కోచింగ్ సెంటర్ సందర్శించి విద్యార్థుల ను స్కూలుకు వెళ్లే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఆర్ పి ఎస్ ఎఫ్ డివిజన్ అధ్యక్షులు మాణిక్య ప్రసాద్, నాయకులు రత్నం, లక్ష్మన్న, రాజు, శంకర్ తదితరులు పాల్గొన్నారు

# పోలీస్ "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి 105 ఫిర్యాదులు..

● ఫిర్యాదులు పునరావృతం కాకుండా చూడండి.. ● చట్ట పరిధిలో సంతృప్తి చెందేలా సమస్యలను పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు. ● జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్.

పల్లె వెలుగు నంద్యాల క్రైమ్. నంద్యాల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం ( 21-09-2026) నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ ఫిర్యాదిదారుల నుంచి 105 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా




జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులతో జిల్లా ఎస్పీ స్వయంగా మాట్లాడి ఫిర్యాదులపై పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని,నిర్ణీత గడువు లోపల ఫిర్యాదులను పరిష్కరించాలని, ఫిర్యాదులు పునరావృతం కాకుండా చూడాలని,ఫిర్యాదుల పట్ల అలసత్వం వ్యవహరించరాదని సంబంధిత అధికారులను ఆదేశించారు. పరిష్కరించిన ఫిర్యాదుల వివరాలను జిల్లా ప్రధాన కార్యాలయానికి అందజేయాలన్నారు.

# మైనార్టీల ఆస్తులు కబ్జా చేస్తారా?

## కూటమి ప్రభుత్వంపై మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి తీవ్ర ధ్వజం.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో "అధికారంలోకి వస్తే వక్ఫ్ బోర్డు ఆస్తులను కాపాడుతామని మాయమాటలు చెప్పిన కూటమి నేతలు, నేడు మైనార్టీల స్థలాలను ప్రభుత్వానికి ధారాదత్తం చేయడం ఘోరాతిఘోరం. స్వయంగా ప్రభుత్వమే మైనార్టీల హక్కులు, స్థలాలను కబ్జా చేసే దుస్థితికి దిగజారింది" అని నంద్యాల మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్సీపీ నేత శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. నంద్యాల పట్టణంలో కూటమి ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై ఎస్డీపీఐ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమానికి శిల్పా రవిరెడ్డి, వైఎస్సార్సీపీ ఎమ్మెల్సీ ఇస్సాక్ బాషాతో కలిసి హాజరై సంపూర్ణ మద్దతు ప్రకటించారు.
ఈ సందర్భంగా శిల్పా రవిరెడ్డి మాట్లాడుతూ కూటమి పాలనపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. వైఎస్సార్సీపీ హయాంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి మైనార్టీల సంక్షేమం, విద్య కోసం ఎంతో కృషి చేశారు. అందులో భాగంగానే నంద్యాలలో ఉర్దూ కళాశాల వసతిగృహం భవనాలను నిర్మిస్తే, ఈ కూటమి ప్రభుత్వం వాటిని ప్రభుత్వ కార్యాలయాలకు కేటాయించుకోవాలని చూడటం దారుణం అన్నారు. వక్ఫ్ బోర్డు, మైనార్టీల స్థలాలను కేవలం వారి అభ్యున్నతికే ఉపయోగించాలి తప్ప ప్రభుత్వ అవసరాలకు వాడరాదన్నారు. అధికారం చేపట్టి రెండున్నరేళ్లు కాస్తున్నా ప్రజలకు ఇచ్చిన ఒక్క హామీని కూడా నెరవేర్చలేదని విమర్శించారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వలేదు, కొత్త పెన్షన్ల ఊసే లేదు. రైతులకు 'రైతు భరోసా' ఎగ్గొట్టి వారిని రోడ్డున పడేసిన దౌర్భాగ్య ప్రభుత్వం అని తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. మైనార్టీల హక్కులను కాలరాస్తూ, ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న ఈ కూటమి ప్రభుత్వంపై రాజీలేని పోరాటం చేస్తామన్నారు. బాధితులు, ప్రజాసంఘాలు చేసే ప్రతీ పోరాటానికి వైఎస్సార్సీపీ వెన్నుముకగా నిలుస్తుందని స్పష్టం చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఇస్సాక్ బాషా, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గంగిశెట్టి శ్రీధర్, రాష్ట్ర మహిళా విభాగం సెక్రటరీ శశికళ రెడ్డి, రాష్ట్రఎస్టీ సెల్ కార్యదర్శి ఆంజనేయులు మాజీ కౌన్సిలర్ తమిమ్, మాజీ కౌన్సిలర్లు లక్ష్మీనారాయణ, కిరణ్ కుమార్, గన్ని కరీం, జలీల్, వైఎస్సార్సీపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, మైనార్టీ సంఘాల నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.




# అర్జీదారులను నేరుగా కలవాలి : కమిషనర్ చల్లా ఓబులేసు

☛ఫిర్యాదుల పరిష్కారానికి క్షేత్రస్థాయిలోకి వెళ్లాల్సిందే
☛ప్రజా ఫిర్యాదుల స్వీకరణకు 18 అర్జీలు



పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ : కర్నూలు నగర ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకుని, వాటికి సత్వర పరిష్కారం చూపేందుకు అధికారులు అర్జీదారులను నేరుగా కలిసి, సమస్యలను తెలుసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు ఆదేశించారు. ప్రజల నుంచి అందుతున్న ఫిర్యాదులపై సంబంధిత అధికారులు తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో పర్యటించి, వాస్తవ పరిస్థితులను పరిశీలించిన అనంతరం పరిష్కార చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు.స్థానిక ఎస్బీఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో మొత్తం 18 అర్జీలు స్వీకరించారు. ప్రతి అర్జీని సంబంధిత శాఖల అధికారులు పరిశీలించి, సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేలా చర్యలు చేపడతామని కమిషనర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్.జి.వి. కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, ఎస్.ఈ. రమణమూర్తి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ ఎం. రఘు, డిసిపి శబ్నం శాస్త్రీ, ఏసీపీ నాగరాజు, కార్యదర్శి నాగరాజు, మేనేజర్ జునైద్, ఆర్వో క్రిస్టోఫర్, వాజిద్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# 25న జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం



బండి ఆత్మకూరు పల్లె వెలుగు సెప్టెంబర్ 21: ఈనెల 25న జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని వైద్యాధికారులు సవిత భావన రెడ్డిలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా బండి ఆత్మకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం అంగన్వాడీ టీచర్లు ఆశా వర్కర్లు ఎమ్ ఎల్ హెచ్ పి లకు కార్యక్రమం పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఒకటి నుండి 19 సంవత్సరముల వయసులోపు కలిగిన పిల్లలందరికీ నాలుగువందల మిల్లీగ్రాముల ఆల్బెండజోల్ మాత్రలను ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అందరూ కృషి చేయాలని వైద్యాధికారులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ రవికుమార్ ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# పోషక ఆహారాలు కలిగిన ఆహారాలు తీసుకుంటే,,

## ఆరోగ్యంగా ఉంటారు,,



నందవరం పల్లె వెలుగు సెప్టెంబర్ 21 9వ జాతీయ పోషణ మాసం సందర్భంగా నందవరం మండలం టి సోమలగూడూరు గ్రామం అంగన్వాడి సెంటర్ 3 నందు ఈరోజు అంగన్వాడి కార్యకర్తలు అందరూ కూడి పోషణ మాసంను నిర్వహించడం జరిగింది ఈ సమావేశాన్ని ఉద్దేశించి అంగన్వాడి కార్యకర్తలు మాట్లాడుతూ పోషకాహారంతోనే ఆరోగ్యకరమైన సమాజం ఏర్పడుతుంది పోషకాహార లోపం వల్ల కలిగే అనారోగ్య సమస్యలను నివారించేందుకు అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలి, చిన్నారులు, గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికలు పోషకాహారంపై అవగాహన కలిగి ఉండాలన్నారు. రోజువారీ ఆహారంలో ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు, చిరుధాన్యాలు వంటి పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలను తీసుకోవాలని సూచించారు. పోషకాహారంపై ప్రతి కుటుంబంలో అవగాహన పెంచడమే పోషణ మాసం ముఖ్య ఉద్దేశమని మాట్లాడారు. కార్యక్రమంలో పాల్గొన్నవారు అంగన్వాడీ వర్కర్స్ సుజాత వేదవతి రాణేమ్మ పుణ్యవతి మరియు కిషోర్ బాలికలు చిన్నారులు గర్భవతులు తదితరులు పాల్గొన్నారు

# కంప చెట్లతో ఇబ్బందులు.. స్పందించిన ప్రసన్న



పోరుమామిళ్ల, సెప్టెంబర్ 21 ( పల్లె వెలుగు ): రంగసముద్రం పంచాయతీ పరిధిలోని గిరినగర్ టీ. వీ.ఎస్ షోరూమ్ వీధిలో రహదారికి ఇరువైపులా కంప చెట్లు పెరిగి వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయి. ముఖ్యంగా రాత్రి వేళల్లో రోడ్డుపై ప్రయాణించే వాహనదారుల ముఖాలకు కంపలు తగులుతుండటంతో ప్రమాదాలకు అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న పోరుమామిళ్లకు చెందిన ప్రసన్న (అయ్యప్ప) వెంటనే స్పందించి, తన సొంత ఖర్చులతో రహదారికి అడ్డుగా ఉన్న కంప చెట్లను తొలగించి పరిసరాలను శుభ్రం చేశారు. ప్రజలకు ఇబ్బంది కలిగించే చిన్నచిన్న సమస్యలపై తన స్థాయిలో స్పందిస్తూ, గతంలోనూ పలు సేవా కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారంలో తన వంతు బాధ్యతగా సేవ చేయడమే ప్రధాన లక్ష్యమని ప్రసన్న (అయ్యప్ప) పేర్కొన్నారు. పంచాయతీ స్థాయిలో ప్రజలకు అవసరమైన విషయాల్లో చురుగ్గా పాల్గొంటూ, ప్రజలతో మమేకమై ప్రజల మనిషిగా ఉండాలనే ఆకాంక్ష తనకు ఉందని ఈ సందర్భంగా తెలిపారు.

## డిమాండ్లు పరిష్కరించేంత వరకు సమ్మె విరమించం



బండి ఆత్మకూరు పల్లె వెలుగు సెప్టెంబర్ 21: తమ డిమాండ్లను పరిష్కరించేంతవరకు సమ్మె విరమించబోమని వీఆర్ఏలు స్పష్టం చేశారు. తమ డిమాండ్ల సాధన కోసం ఈనెల 16వ తేదీ నుండి వీఆర్ఏలు చేస్తున్న సమ్మె ఆరవ రోజుకు చేరుకుంది. మండల తాసిల్దార్ కార్యాలయం ఎదుట కడమల కాల్వ, ఈర్నపాడు, ఏ కోడూరు, బి కోడూరు, రామాపురం, సింగవరం గ్రామాలకు చెందిన వీఆర్ఏలు సమ్మె చేశారు. ఈ సందర్భంగా వీఆర్ఏలు మాట్లాడుతూ తెలంగాణ తరహాలో వీఆర్ఏలకు పేస్కేలు వర్తింపజేయాలని అర్హులైన వీఆర్ఏల అందరికీ వన్ టైం సెటిల్మెంట్ కింద వీఆర్వోలుగా పదోన్నతి కల్పించాలని డిమాండ్ చేశారు. మరణించిన వీఆర్ఏల స్థానంలో వైశ్య తో సంబంధం లేకుండా వారి నామినీలను వీఆర్వోలుగా నియమించాలని డిమాండ్ చేశారు. వాచ్మెన్లు, అటెండర్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, డ్రైవర్ పోస్టులను ఔట్సోర్సింగ్ విధానంలో భర్తీ చేయాలని జారీ చేసిన జీవో నెంబర్ 42 రద్దుచేసి అర్హులైన వీఆర్ఏలకు పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు. తమ సమస్యలను పరిష్కరించే వరకు ఎలాంటి పరిస్థితులలోనూ సమ్మె విరమించ బోమని డిమాండ్లు పరిష్కరించేంత వరకు సమ్మె కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఆరు రోజులుగా సమ్మె చేస్తున్న వీఆర్ఏలకు ప్రతిపక్ష నాయకులు ఎవరు మద్దతు తెలపకపోవడం విచారకరం.

## ఏడిఆర్ లపై అవగాహన.. విద్యార్థులకు క్విజ్ పోటీ..

**-ఔషధాల సురక్షిత వినియోగం, రోగి భద్రతపై అవగాహన..**

పాణ్యం సెప్టెంబర్ 21 పల్లె వెలుగు : జాతీయ ఫార్మాకోవిజిలెన్స్ వారోత్సవాలు--2026లో భాగంగా శాంతిరాం కాలేజ్ ఆఫ్ ఫార్మసీ ఆధ్వర్యంలో సోమవారం పలు అవగాహన



కార్యక్రమాలు నిర్వహించారు.ఫార్మాకోవిజిలెన్స్ ద్వారా ఔషధాల హేతుబద్ధ వినియోగాన్ని ప్రోత్సహించడం -- సురక్షిత ఆరోగ్య సంరక్షణ దిశగా ఒక అడుగు అనే ప్రధాన ఇతివృత్తంతో వారోత్సవాల్లో ఐదో రోజు కార్యక్రమాలు నిర్వహించారు.శాంతిరాం మెడికల్ కాలేజ్ ఢ జనరల్ హాస్పిటల్లో వైద్యులు, వైద్య సిబ్బందికి లిప్రతికూల ఔషధ ప్రతిచర్యలు పై అవగాహన కల్పించారు. ఏడిఆర్ లను గుర్తించడం, అనుమానిత ప్రతికూల ప్రతిచర్యలను సకాలంలో నివేదించడం,ఔషధాల సురక్షిత వినియోగం, రోగి భద్రతలో ఫార్మాకోవిజిలెన్స్ ప్రాధాన్యత వంటి అంశాలను వివరించారు.అనంతరం శాంతిరాం కాలేజ్ ఆఫ్ ఫార్మసీలో విద్యార్థులకు ఫార్మాకోవిజిలెన్స్ అంశాలపై క్విజ్ పోటీ నిర్వహించారు. ఔషధ భద్రత, ఏడిఆర్ ల గుర్తింపు--నివేదిక, రేషనల్ డ్రగ్ యూజ్ తదితర అంశాలపై ప్రశ్నలు అడిగారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ పరిజ్ఞానాన్ని ప్రదర్శించారు.ఔషధాల సురక్షిత వినియోగంపై అవగాహన పెంపొందించడం, ాణ=లను గుర్తించి నివేదించే విధానాన్ని బలోపేతం చేయడం, రోగి భద్రతకు ప్రాధాన్యత కల్పించడమే ఫార్మాకోవిజిలెన్స్ వారోత్సవాల ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. వారోత్సవాల్లో భాగంగా మరిన్ని అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

## విద్యార్థుల్లోవృత్తినైపుణ్యాభివృద్ధి పెంచేందుకు ఇండస్ట్రియల్ విజిట్




దొర్నిపాడు సెప్టెంబర్ 21 పల్లె వెలుగు న్యూస్ విద్యార్థుల్లో వృత్తినైపుణ్య అభివృద్ధిని పెంచడమే లక్ష్యంగ ప్రభుత్వం పలు పాఠశాలలో వృత్తివిద్యా నైపుణ్యం కోర్సులను ప్రవేశపెట్టింది.ఇందులో భాగంగా నంద్యాలజిల్లాఆళ్లగడ్డనియోజకవర్గం, దొర్నిపాడు జడ్పీ పాఠశాల విద్యార్థులకు ఇండస్ట్రియల్ విజిట్ కార్యక్రమంయాగంటి పల్లె కృషివిజ్ఞానకేంద్రంనువిద్యార్థులువిజిట్ చేయడం జరిగిందని మండల విద్యాధికారి మనోహర్ రెడ్డిపాఠశాలప్రధానోపాధ్యాయురాలుచెన్నకేశ్వరిలు తెలిపారు ఈసందర్భంగవారుమాట్లాడుతూ డ్రోన్ ఎగురవేయుట, కోళ్లు ,గొర్రెలు, దేశియ ఆవుల పెంపకం ,సేంద్రియ పద్ధతులలో వ్యవసాయం, పుట్టగొడుగుల పెంపకం తదితర విషయాలపై అక్కడి ఫీల్డ్ టెక్నీషియన్ చంద్రశేఖర్ ప్రత్యక్షంగా విద్యార్థులకు ప్రయోగాత్మకంగా చేసి చూపించడంతోపాటు దీనిపైఅవగాహనకల్పించారు.విద్యార్థులు అందరూ ఎంతో ఆసక్తితో చక్కగా, శ్రద్ధగా విని ఒక నూతనఅనుభవాన్ని పొందినట్లు ఈ విజిట్ ద్వారా అవగాహన కలిగినట్లు విద్యార్థులకుచాలా ఉపయోగకరంగా ఉందని తెలిపారు, ఈ కార్యక్రమంలోపిడి దేవా,ఉపాధ్యాయులు సాయి కృష్ణ,అర్షియా తదితరులు పాల్గొన్నారు.

## నంద్యాలలో కుటుంబాలను పరామర్శించిన శిల్పా రవి

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. .పట్టణంలోని వివిధ వార్డులకు చెందిన వైఎస్సార్




కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అలాగే పలువురు స్థానిక ప్రజల ఇళ్లలో ఇటీవల జరిగిన మరణాలు, అనారోగ్య సమస్యల గురించి తెలుసుకున్న ఆయన నేరుగా వారి నివాసాలకు వెళ్లారు. అనంతరం శిల్పా రవిచంద్ర కిశోర్ రెడ్డి మరణించిన వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయా కుటుంబ సభ్యులను ఓదార్చి, అధైర్యపడవద్దని ధైర్యం చెప్పారు.పార్టీ అండగా ఉంటుంది: వైఎస్సార్సీపీ కుటుంబంలో ప్రతి ఒక్క కార్యకర్తకు, నాయకుడికి తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని, ఏ కష్టం వచ్చినా పార్టీ పరంగా, వ్యక్తిగతంగా సహాయ సహకారాలు అందిస్తామని భరోసా కల్పించారు.

# హామీలు అమలు చేయాలి..

## ప్రజా వ్యతిరేక నిర్ణయాలను వెనక్కి తీసుకోవాలి.

**ఎస్ డి పి ఐ ఆధ్వర్యంలో నంద్యాలలో నిరాహార దీక్ష.**




పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. నంద్యాల జిల్లా వ్యాప్తంగా కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, ప్రజా వ్యతిరేక నిర్ణయాలను తక్షణమే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఎస్ డి పి ఐ ఆధ్వర్యంలో నంద్యాల గాంధీ చౌక్లో నిరాహార దీక్ష కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎస్ డి పి ఐ నాయకులు మాట్లాడుతూ నంద్యాల జిల్లా ప్రజలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన పలు హామీలు ఇప్పటికీ అమలుకు నోచుకోలేదని అన్నారు. హామీల అమలులో ప్రభుత్వం కాలయాపన చేయకుండా వెంటనే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

ఎస్ డి పి ఐ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఏజాస్ హుస్సేన్ మాట్లాడుతూ, నంద్యాల జిల్లా పట్టణ ప్రాంతాల్లోని నిరుపేద ప్రజలకు 2 సెంట్ల భూమి ఇస్తామన్న హామీ ఏమైందని, నంద్యాలలోని వ్యవసాయ పరిశోధన కేంద్రం నుంచి తాత్కాలిక కలెక్టరేట్ను వెంటనే తరలిస్తామని ఇచ్చిన హామీని ప్రభుత్వం నిలబెట్టుకోవాలని అన్నారు.

నంద్యాల వైసీపీ మాజీ ఎమ్మెల్యే శిల్ప కిషోర్ రెడ్డి మాట్లాడుతూ, నంద్యాలలోని కుందూనదిపై నూతన బ్రిడ్జి నిర్మాణాన్ని పూర్తి చేస్తామని ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. లోకేష్ యువగళం సందర్భంగా నంద్యాలలో పసుపు మార్కెట్, కోల్డ్ స్టోరేజీలు ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీని కూడా వెంటనే నెరవేర్చాలని కోరారు.

సిపిఐ నాయకులు బాబా ఫక్రుద్దీన్ మాట్లాడుతూ, శ్రీశైలాన్ని తిరుమల స్థాయిలో అభివృద్ధి చేసి తీర్చిదిద్దుతామని ఇచ్చిన హామీని ప్రభుత్వం అమలు చేయాలని అన్నారు. నంద్యాల జిల్లా వ్యాప్తంగా టిడ్కో గృహాలను పూర్తిస్థాయిలో నిర్మించి అర్హులైన లబ్ధిదారులకు అందించాలని డిమాండ్ చేశారు.

నంద్యాల అసెంబ్లీ ఎస్ డి పి ఐ అధ్యక్షులు ఫాజిల్ దేశాయ్ మాట్లాడుతూ, నంద్యాల మున్సిపల్ సిబ్బంది వేధింపుల కారణంగా మృతి చెందిన ఆర్మీ జవాన్ దౌలత్ ఖాన్ కుటుంబాన్ని ఆదుకుంటామని, ఆయన కుమారైకు ఉద్యోగం ఇస్తామని ప్రభుత్వం ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని కోరారు. అలాగే ఆళ్లగడ్డ అసెంబ్లీ పరిధిలో వ్యాపారస్తులకు గేట్ల ఇబ్బందులు లేకుండా చూస్తామని, నందికొట్కూరు కుమ్మరి ఏరియాలో ప్రజల మధ్య ఉన్న డంపింగ్ యార్డును తొలగిస్తామని ఇచ్చిన హామీలను కూడా ప్రభుత్వం నెరవేర్చాలని డిమాండ్ చేశారు.

ఉమెన్ ఇండియా మూమెంట్ రాష్ట్ర అధ్యక్షురాలు అడ్వకేట్ నయామున్నీసా మాట్లాడుతూ, బాలికల పాఠశాలలు, కళాశాలలు, హాస్టళ్ల కోసం కేటాయించిన 6 మైనారిటీ భవనాలను జిల్లా పరిషత్కు అప్పగించే నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఎమ్మెల్సీ ఇసాక్ భాష మాట్లాడుతూ, నూనెపల్లె మార్కెట్ యార్డులో రైతులకు చెందిన 2 ఎకరాల భూమిని టీడీపీ పార్టీ కార్యాలయానికి కేటాయించే నిర్ణయాన్ని రద్దు చేయాలని అన్నారు. అలాగే వక్ఫ్ ఆస్తులను కోర్టు కాంప్లెక్స్, ఎస్పీ కార్యాలయం తదితర ప్రభుత్వ అవసరాలకు కేటాయించే నిర్ణయాలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాయలసీమ సాగునీటి పోరాట సమితి నాయకులు రామచంద్ర రెడ్డి మాట్లాడుతూ ఇటీవల ఎల్నినో ప్రభావంతో నష్టపోయిన నంద్యాల జిల్లా రైతులను ప్రభుత్వం వెంటనే ఆర్థికంగా ఆదుకోవాలని, పంట నష్టాన్ని సమగ్రంగా అంచనా వేసి తగిన పరిహారం అందించాలని నాయకులు కోరారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తే, ప్రజల తరఫున ఎస్ డి పి ఐ నిరంతరం పోరాటాలు కొనసాగిస్తుందని నాయకులు స్పష్టం చేశారు.

ఈ నిరాహార దీక్షకు మద్దతు ఇచ్చిన వారిలో అయ్యో ఏం ఎల్ నంద్యాల జిల్లా అధ్యక్షులు హాజీ కరిముల్లా మస్తాన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మస్తాన్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి జి సోమన్న, ఆర్ పి ఎస్ నాయకులు శివరామకృష్ణ, క్రిస్టియన్ జేఏసీ అధ్యక్షులు మన్యం జానయ్య, ముస్లిం ఐక్యవేదిక నాయకులు పెద్ద మున్న, సీనియర్ అడ్వకేట్ శంకరయ్య, అడ్వకేట్ శ్రీనివాసులు, వైసిపి పార్టీ మాజీ చైర్ పర్సన్ గంగిశెట్టి శ్రీధర్, యువజన విభాగం నాయకులు సాయి కృష్ణ, మహిళా విభాగం నాయకురాలు శశికళ, మరియు వైసీపీ పార్టీ మాజీ కౌన్సిలర్ లు, మైనార్టీ నాయకులు, ఎస్ డి పి ఐ జిల్లా, అసెంబ్లీ నాయకులు, డబ్యూ ఐ ఎం నాయకులు, యంగ్ డెమోక్రాట్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజా దరఖాస్తులకు నిర్ణీత గడువులోగా పరిష్కారం చూపాలి.

**-పిజిఆర్ఎస్కు 362 దరఖాస్తులు. -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**



పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. ప్రజా సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ, పిజిఆర్ఎస్ ద్వారా అందిన దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించి అర్జీదారులకు సంతృప్తి చెందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాల్లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి కలెక్టర్ దరఖాస్తులను స్వీకరించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పిజిఆర్ఎస్ ద్వారా 362 దరఖాస్తులు అందినట్లు తెలిపారు. అధికారుల పిజిఆర్ఎస్ లాగిన్లలో ఇప్పటివరకు పరిశీలించని 135 దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయని, వాటిని వెంటనే ఓపెన్ చేసి పరిశీలించి పరిష్కరించాలని ఆదేశించారు. ఏ దరఖాస్తు కూడా ఎట్ టు వ్యూ స్థాయిలో పెండింగ్లో ఉండకుండా ఎప్పటికప్పుడు పరిశీలించాలని, బియాండ్ ఎస్ఎల్ఏకు వెళ్లకుండా నిర్ణీత గడువులోగా పరిష్కారం చూపాలని స్పష్టం చేశారు. రీఓపెన్ అయిన దరఖాస్తుల్లో ఇంకా 13 అర్జీలు పరిష్కరించాల్సి ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వారికి సమర్పించిన దరఖాస్తుల్లో ఒక అర్జీ ఇంకా పెండింగ్లో ఉందని, దానిపై ప్రత్యేక దృష్టి సారించి త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో జాప్యం లేకుండా, ప్రతి అర్జీపై తీసుకున్న చర్యలను పిజిఆర్ఎస్లో సక్రమంగా నమోదు చేయాలని సూచించారు.

**రెవెన్యూ క్లినిక్స్ ద్వారా 170 అర్జీల స్వీకరణ**

రెవెన్యూ క్లినిక్స్ ద్వారా జిల్లాలో మొత్తం 170 దరఖాస్తులు స్వీకరించగా, వాటిలో రెవెన్యూ, గ్రామ/వార్డు సచివాలయ సేవలకు సంబంధించి 6, అడంగల్ సవరణలకు 24, చుక్కల భూముల క్రమబద్ధీకరణ, 22-ఎ భూములకు సంబంధించి 11, అసైన్డ్ భూములు, భూ ఆక్రమణలకు సంబంధించి 41, రెవెన్యూ కోర్టు విచారణలు/ఆర్ఓఆర్కు సంబంధించి 40, సర్వే, రీ-సర్వేలకు సంబంధించి 46, దేవాదాయ, వక్ఫ్ భూములకు సంబంధించి 2 దరఖాస్తులు ఉన్నట్లు కలెక్టర్ వివరించారు. రెవెన్యూ క్లినిక్స్లో స్వీకరించిన ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో పరిశీలించి, సంబంధిత శాఖల సమన్వయంతో త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

**పిజిఆర్ఎస్ ద్వారా అందిన కొన్ని దరఖాస్తులు**

1)ఆత్మకూరు మండలం శ్రీరామనగర్, కప్పలగుంటకు చెందిన కళావతి తన ఆస్తి పన్ను, రిజిస్ట్రేషన్ పత్రాలు, ఈసీ ఆధారంగా తనకు కేటాయించిన డోర్ నంబర్ను మున్సిపాలిటీ పొరపాటున మరో వ్యక్తికి కేటాయించిందని, తనకు కేటాయించిన డోర్ నంబర్ను తిరిగి మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు సమర్పించారు.

2)మిడ్తూరు మండలం వీపనగండ్లకు చెందిన రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగి వెల్పుల మాణిక్యరావు, తన తల్లి పేరుతో వీపనగండ్ల గ్రామ పొలిమేరలోని సర్వే నంబర్ 14లో ఉన్న భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకున్నందున, నిబంధనల మేరకు నష్టపరిహారం అందించాలని కోరుతూ దరఖాస్తు సమర్పించారు.

3)నందికొట్కూరు మండలం: విద్యపోగు లక్ష్మీదేవి తన భర్త మరణించడంతో జీవనోపాధి కష్టంగా మారిందని, తనకు ఇంటి స్థలం మంజూరు చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్కు దరఖాస్తు సమర్పించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ జి. సూరజ్ ధనుంజయ్, డీఆర్ఓ రాము నాయక్, పిజిఆర్ఎస్ నోడల్ అధికారి ఉమామహేశ్వరి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, నంద్యాల ఆర్డీఓ విశ్వనాథ్, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ పుట్టరాజ స్వామి 16వ వర్ధంతి పుణ్యతిథి

హొళగుంద పల్లె వెలుగు సెప్టెంబర్ : 21 శ్రీ పుట్టరాజ స్వామి వారి 16వ వర్ధంతి పుణ్యతిథి కార్యక్రమాన్ని పుట్టరాజ స్వామి సేవా ట్రస్ట్, గ్రామ భక్త బృందం ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఈడిగ గోవింద్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా



మారికోటూరు శ్రీధరగడే స్వామి చేతుల మీదుగా గోవింద్ గౌడ్ను శాలువా, పూలహారాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం స్వామివారి ఆశీస్సులను గోవింద్ గౌడ్కు అందించారు. ఈ కార్యక్రమంలో భక్తులు, గ్రామస్తులు, సేవా ట్రస్ట్ సభ్యులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమం భక్తి వాతావరణంలో కొనసాగింది.


# పథకాల అమలు, అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి.

**☛డిసెంబర్ నాటికి నిర్దేశిత లక్ష్యాల సాధనకు సమగ్ర కార్యాచరణ.**

**☛అధికారులు శాఖల వారీగా పురోగతిపై ప్రత్యేక దృష్టి సారించాలి - కలెక్టర్ జి. రాజకుమారి.**

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. జిల్లాలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలు, గృహనిర్మాణం, తాగునీటి సరఫరా, మౌలిక వసతులు, పారిశ్రామిక అభివృద్ధి, పర్యాటక రంగం తదితర కార్యక్రమాలను నిర్దేశిత గడువులో పూర్తి చేసేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాల్లో ఫిర్యాదుల స్వీకరణ అనంతరం అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్, డిఆర్ఓ రాము నాయక్ జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కేంద్ర ప్రాయోజిత పథకాల కింద మొదటి త్రైమాసిక వ్యయాన్ని 100 శాతం బుక్ చేసి, తదుపరి నిధుల వినియోగానికి ముందస్తు కార్యాచరణ సిద్ధం చేసుకోవాలని సూచిస్తూ డిసెంబర్ నాటికి గణనీయమైన పురోగతి సాధించాలని ఆదేశించారు. పి ఎం ఎస్ ఈ టి యు




కార్యక్రమంలో భాగంగా పరిశ్రమల ద్వారా ఐటీఐల దత్తత ప్రక్రియను వేగవంతం చేయాలని, జిల్లాలోని ప్రతి నియోజకవర్గానికి మంజూరైన ఎం ఎస్ ఎం ఈ పార్కుల్లో రోడ్లు, నీరు, పైప్‌లైన్లు తదితర మౌలిక వసతుల పనులను జాయింట్ కలెక్టర్ నేతృత్వంలో క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. డిసెంబర్ 31 నాటికి జిల్లాలో నిలిచిపోయిన, అసంపూర్తిగా ఉన్న సుమారు 15 వేల గృహాలను పూర్తి చేసేలా ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని కలెక్టర్ సూచించారు. టిడ్కో ఇళ్ల పనులను వేగవంతం చేసి, మున్సిపల్ కమిషనర్ల సమన్వయంతో అర్హులైన లబ్ధిదారులకు అప్పగించే ప్రక్రియను పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

పర్యాటక అభివృద్ధికి హెల్త్ రిసార్ట్స్, రెవెన్యూ సైట్లు, రోడ్‌సైడ్ సౌకర్యాలకు సంబంధించిన భూ ప్రతిపాదనలను వేగవంతం చేయాలన్నారు. జిల్లాలో నంది ఫెస్టివల్, బెలూం ఫెస్టివల్ వంటి స్థానిక ఉత్సవాలను ప్రోత్సహించాలని కలెక్టర్ సూచించారు. ప్రతి నియోజకవర్గంలో ప్రభుత్వ స్థలంలో శాశ్వత హెలిప్యాడ్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, జిల్లా కేంద్రానికి హెలిపోర్ట్ లేని నేపథ్యంలో హెలిపోర్ట్ కోసం 10-15 ఎకరాల ప్రభుత్వ భూమిని గుర్తించాలని కలెక్టర్ ఆదేశించారు. జలధార ఫేజ్-2 పనులతో పాటు మొక్కల పెంపకం, రూఫ్ వాటర్ హార్వెస్టింగ్, కంపోస్ట్ పిట్ల నిర్మాణాన్ని వేగవంతం చేయడంతో పాటు, అమృత్ మరియు వాటర్‌షెడ్ ప్రాజెక్టుల అధికారుల సమన్వయంతో నీటి వనరులను సుందరీకరించాలని సూచించారు. అటవీ శాఖ నర్సరీల అభివృద్ధి, ఆటిజం సెంటర్ల నిర్మాణం, తాగునీరు, మరుగుదొడ్లు, వన్‌స్టాప్ సెంటర్ల నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ ఆదేశించారు.

## జెడ్పీ కార్యకలాపాలకు నంద్యాలలో

# తాత్కాలిక కార్యాలయ ఏర్పాట్లు.

**అనువైన భవనం, మౌలిక వసతులను పరిశీలించిన కలెక్టర్ జి. రాజకుమారి.**




పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. జిల్లా ప్రజా పరిషత్ (జెడ్పీ) కార్యకలాపాలను నంద్యాల నుంచే సజావుగా నిర్వహించేందుకు అవసరమైన కార్యాలయ వసతులను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రస్తుత జెడ్పీ పాలకవర్గం పదవీకాలం సెప్టెంబరు 24తో ముగియనుండగా, సెప్టెంబరు 25 నుంచి జిల్లా కలెక్టర్ ప్రత్యేక అధికారిగా బాధ్యతలు నిర్వహించనున్న నేపథ్యంలో జెడ్పీ కార్యాలయ ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించారు. జెడ్పీ కార్యాలయాన్ని తాత్కాలికంగా ఏర్పాటు చేసేందుకు నంద్యాలలో అందుబాటులో ఉన్న ప్రభుత్వ కార్యాలయ భవనాలు, వసతులను జిల్లా కలెక్టర్ సోమవారం పరిశీలించారు. ఎంపీడీఓ కార్యాలయం, ఆర్‌డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్ ఆడిట్ కార్యాలయ ప్రాంగణాల్లో అందుబాటులో ఉన్న గదులు, కార్యాలయ నిర్వహణకు అనువైన వసతులు, సిబ్బందికి కల్పించాల్సిన సౌకర్యాలను పరిశీలించారు. నూతన జెడ్పీ భవనం అందుబాటులోకి వచ్చే వరకు అనువైన తాత్కాలిక భవనంలో కార్యాలయ కార్యకలాపాలు సజావుగా కొనసాగేలా అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. సెప్టెంబరు 25 నుంచి ప్రత్యేక అధికారి పర్యవేక్షణలో జెడ్పీ కార్యకలాపాలు కొనసాగనున్న నేపథ్యంలో డిప్యూటీ సీఈఓ, అకౌంట్స్ ఆఫీసర్‌తో పాటు సుమారు 50 మంది సిబ్బంది కర్నూలు నుంచి నంద్యాలకు రానున్నట్లు కలెక్టర్ తెలిపారు. వారికి అవసరమైన కార్యాలయ గదులు, మౌలిక వసతులు, ఇతర సౌకర్యాలను సమకూర్చేలా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు.

## ప్రపంచ ఆయుర్వేద దినోత్సవం సందర్భంగా

# ఉచిత ప్రత్యేక వైద్య శిబిరం.

**సెప్టెంబర్ 23 వ తేదీన ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు వైద్య సేవలు.**
**జిల్లా అధికారులందరూ అవకాశాన్ని సద్వినియోగం చూసుకోవాలి: జిల్లా కలెక్టర్ రాజ కుమారి గణియా.**



పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. ప్రపంచ ఆయుర్వేద దినోత్సవాన్ని పురస్కరించుకుని కలెక్టరేట్ లోని ప్రజా సమస్యల పరిష్కార వేదిక హాల్ నందు ఉచిత ప్రత్యేక ఆయుర్వేద వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ రాజ కుమారి గణియా తెలిపారు. సెప్టెంబర్ 23 వ తేదీన ఉదయం 9:00 గంటల నుంచి మధ్యాహ్నం 2:00 గంటల వరకు నిర్వహించే ఈ శిబిరాన్ని జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులు, సిబ్బంది తమ కుటుంబ సభ్యులతో కలిసి సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఈ ప్రత్యేక వైద్య శిబిరంలో ఆయుర్వేద నిపుణులైన వైద్యులు వివిధ ఆరోగ్య సమస్యలకు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా ఆయుర్వేద మందులు అందజేయనున్నారని తెలిపారు.

ఈ సదస్సు ద్వారా

1. నాడీ పరీక్ష నిర్వహించి ఆరోగ్య పరిస్థితిని అంచనా వేయడం.
2. బి.ఎం.డి. పరీక్ష ద్వారా ఎముకల సాంద్రతను పరీక్షించడం. ముఖ్యంగా 40--50 సంవత్సరాలు పైబడిన వారు ఈ పరీక్ష చేయించుకోవాలని సూచించారు.
3. హెచ్‌బి. 4. ఆర్‌బిఎస్ పరీక్షలు
5. ఆరోగ్యకరమైన దినచర్య, సరైన నిద్ర, ఆహార నియమాలు, జీవనశైలిపై నిపుణుల సూచనలు అందించడం. 6. పథ్య--అపథ్య విధానాలపై అవగాహన కల్పించి, ఏ ఆహారం తీసుకోవాలి, ఏ ఆహారానికి దూరంగా ఉండాలనే విషయాలపై సూచనలు ఇవ్వడం. 7. వివిధ ఆరోగ్య సమస్యలకు ఉపయోగపడే లైవ్ యోగా థెరపీ ప్రదర్శన, శిక్షణ.
8. పంచకర్మ చికిత్సా విధానాలపై ప్రత్యక్ష ప్రదర్శన నిర్వహించడం.

వెన్నునొప్పి, మెడనొప్పి, స్పాండిలైటిస్, ఎక్కువసేపు తప్పు భంగిమలో కూర్చోవడం వల్ల కలిగే సమస్యలు, మానసిక ఒత్తిడి వంటి వివిధ ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి నిపుణుల సలహాలు ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. జిల్లా అధికారులు కుటుంబ సభ్యులతో కలిసి హాజరు కావాలి అన్నారు.

జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులు తమ పిల్లలు, జీవిత భాగస్వామి, తల్లిదండ్రులతో కలిసి సెప్టెంబర్ 23 తేదీన ఉదయం 9 గంటలకు శిబిరానికి హాజరై ఉచిత వైద్య పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. వైద్య నిపుణుల సలహాలు, అవసరమైన ఉచిత మందులు, ఆహార నియమాలకు సంబంధించిన డైట్ చార్ట్ పొందడంతో పాటు యోగా థెరపీ, పంచకర్మ విధానాలపై అవగాహన పొందాలని అన్నారు. ప్రపంచ ఆయుర్వేద దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహిస్తున్న ఈ ఉచిత వైద్య శిబిరాన్ని జిల్లా అధికారులు అందరు సద్వినియోగం చేసుకోవాలని అధికారులు కోరారు.

# బద్వేల్‌లో వెంకట సాయి మెడికల్ షాప్ సీజ్



బద్వేల్, సెప్టెంబర్ 21 ( పల్లె వెలుగు ): బద్వేల్ పట్టణం నెల్లూరు రోడ్డులోని వెంకట సాయి మెడికల్ షాపును డిప్యూటీ జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి ( డి ఎం హెచ్ ఓ ) డాక్టర్ వి. మల్లేష్ సోమవారం సీజ్ చేశారు. శనివారం పలు దినపత్రికల్లో "మెడికల్ షాపులోనే వైద్యం" అనే శీర్షికతో వచ్చిన వార్తకు డిప్యూటీ డి. ఎం. హెచ్. ఓ తక్షణమే స్పందించారు. ఆ క్రమంలో షాపుపై ఆకస్మిక తనిఖీ చేపట్టారు. తనిఖీ సమయంలో షాపు ప్రొప్రైటర్ రమణ అర్హత లేకుండానే ఒక చిన్నారికి ఇంజక్షన్ వేస్తుండగా అధికారులకు పట్టుబడ్డాడు. అనంతరం షాపు ఆవరణలో విస్తృత తనిఖీలు నిర్వహించగా, వాడేసిన పలు రకాల ఆంటిబయోటిక్ సైరింజెస్ , మెడిసిన్స్ సీసాలు, అలాగే అనుమతి లేని కొన్ని రకాల స్టేరోయిడ్స్ వాడినట్లు ఆధారాలు లభించాయి. డాక్టర్స్ ప్రెస్క్రిప్షన్ లేకుండా, సరైన వైద్య అర్హతలు లేకుండా ట్రీట్మెంట్ చేయడం తీవ్రమైన నేరమని అధికారులు స్పష్టం చేశారు. నియమాలు ఉల్లంఘించే మెడికల్ షాపులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తూ షాపును సీజ్ చేశారు. అనంతరం బద్వేల్ పట్టణంలోని పలు మెడికల్ షాపులు మరియు ఆసుపత్రి లోని మెడికల్ షాపులను తనిఖీ చేసి క్వాలిఫైడ్ ఫార్మసిస్టు లేకుండా ఇతరులతో మందుల పంపిణీ చేస్తే చర్యలు తీసుకోబడును అని హెచ్చరించడం జరిగింది ఈ తనిఖీలో కోట వీధి (యూ పీ హెచ్ సి ) మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శశివర్ధన్ రెడ్డి, హెల్త్ సూపర్వైజర్ డి. వెంకటేశ్వర్లు, హెడ్ కానిస్టేబుల్ శివయ్య, హెల్త్ అసిస్టెంట్లు శ్రీరామయ్య, తదితరులు పాల్గొన్నారు.

# రైలు ఢీకొని వ్యక్తి మృతి...

**మృతుడి వివరాలపై అధికారిక నిర్ధారణ రావాల్సి ఉంది..!**



పాణ్యం సెప్టెంబర్ 21 పల్లె వెలుగు : పాణ్యం సమీపంలోని రైల్వే ట్రాక్‌పై రైలు ఢీకొనడంతో ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన సోమవారం చోటుచేసుకుంది. స్థానికుల సమాచారం మేరకు మృతుడు పాణ్యం అయ్యప్పరెడ్డి కాలనీకి చెందిన వ్యక్తిగా, గొర్రెలు మేపుతూ జీవనం సాగించేవాడిగా తెలుస్తోంది.రైల్వే ట్రాక్‌పై వ్యక్తి మృతి చెందిన విషయాన్ని గుర్తించిన స్థానికులు రైల్వే పోలీసులకు సమాచారం అందించారు.ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు,రైల్వే పోలీసులు, అధికారులు నిర్ధారించాల్సి ఉంది.కాగా,మృతిపై మృతుడి బంధువులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నట్లు స్థానికులు తెలిపారు. ఘటనకు గల కారణాలు,మృతుడి పూర్తి వివరాలు రైల్వే పోలీసుల దర్యాప్తులో వెల్లడికావాల్సి ఉంది.

# గణేష్ నిమజ్జన విజయవంతానికి సహకరించాలి

**● మూడు ఘాట్లలో ప్రత్యేక ఏర్పాట్లు పూర్తి ● కేసీ కెనాల్ వద్ద 5 అడుగుల విగ్రహాలకే అనుమతి ● నిమజ్జనానికి 15 క్రేన్లు, ప్రత్యేక లైటింగ్ ● పూజా సామగ్రిని మండపాల వద్దే వదిలేయాలి**



పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ : కర్నూలు నగరంలో నాలుగు దశాబ్దాలుగా అత్యంత వైభవంగా కొనసాగుతున్న గణనాథుని నిమజ్జనానికి ఈ ఏడాది కూడా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, నిమజ్జనం విజయవంతంగా జరిగేందుకు భక్తులు సహకరించాలని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు కోరారు. సోమవారం ఆయన కేసీ కెనాల్ వినాయక ఘాట్, నన్నూరు టోల్ ప్లాజా, ఉలిందకొండ వద్ద హెచ్ఎన్ఎస్ఎస్ కెనాల్ తీరంలో ఏర్పాటు చేసిన ఘాట్‌లను పరిశీలించారు. అనంతరం వినాయక ఘాట్ వద్ద గణేష్ మహోత్సవ కేంద్ర సమితి కార్యాలయంలో కమిటీ సభ్యులు, సంబంధిత శాఖల అధికారులతో ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మూడు ఘాట్ల వద్ద 15 క్రేన్లు, ప్రత్యేక లైటింగ్, మైకులు, మెటల్ రోడ్లు, రంగులు తదితర ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కమిషనర్ తెలిపారు. కేసీ కెనాల్ వినాయక ఘాట్‌ను మూడు నెలల క్రితమే ప్రత్యేకంగా అభివృద్ధి చేసి, జేసీబీలతో చెత్తాచెదారాన్ని తొలగించడంతో పాటు సీసీ రహదారి, మెట్లు, బండ్, డ్రెయిన్, రాతి నిర్మాణాలు, ఫెన్సింగ్ వంటి పనులు చేపట్టినట్లు వివరించారు. ఘాట్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు డస్ట్‌బిన్లు, చెత్త సేకరణ ట్రాలీలతో పాటు ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ ఏడాది కేసీ కెనాల్‌లో నీరు లేకపోవడంతో 600 మీటర్ల పొడవున ట్యాంకు తరహాలో గోడలు నిర్మించి, అశోక్ నగర్ పంప్‌హౌస్ నుంచి వెలువడే వాష్ వాటర్‌ను వినాయక ఘాట్‌కు తరలించినట్లు కమిషనర్ తెలిపారు. నీటి ప్రవాహం పరిమితంగా ఉన్నందున కేసీ కెనాల్ వద్ద 5 అడుగులలోపు విగ్రహాలకే నిమజ్జనానికి అనుమతి ఉంటుందని స్పష్టం చేశారు. 5 అడుగులకు పైగా ఉన్న విగ్రహాల కోసం నన్నూరు టోల్ ప్లాజా సమీపంలో, ఉలిందకొండ వద్ద హెచ్ఎన్ఎస్ఎస్ కెనాల్ తీరంలో రెండు ప్రత్యామ్నాయ నిమజ్జన ఘాట్లను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.

వినాయక విగ్రహాలతో పాటు పూల దండలు, పులిహోరాలు, ఇతర పూజా సామగ్రిని తీసుకురాకుండా మండపాల వద్దే వదిలేయాలని కమిషనర్ కోరారు. నిమజ్జనం కోసం విగ్రహాన్ని మాత్రమే తీసుకురావాలని, పూజా సామగ్రిని తీసుకొస్తే ఘాట్ వద్ద సిబ్బంది వాటిని తొలగిస్తారని తెలిపారు. చిన్న పిల్లలను క్రేన్లు, నిమజ్జన ప్రాంతాల వద్దకు పంపకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నిమజ్జనం సజావుగా జరిగేందుకు అధికార యంత్రాంగానికి భక్తులు, నిర్వాహకులు పూర్తిగా సహకరించాలని కమిషనర్ కోరారు.



# ఆరవ రోజుకు చేరిన వీఆర్ఏల దీక్ష.



రుద్రవరం. పల్లె వెలుగు : మండల కేంద్రమైన రుద్రవరం లోని తహాశీల్దార్ కార్యాలయం వద్ద చేపట్టిన వీఆర్ఏ ల దీక్ష 6వ రోజుకు చేరుకుంది. సోమవారం తహాశీల్దార్ కార్యాలయం వద్ద సహాయ నిరాకరణ ఉద్యమం దీక్షలో పాల్గొన్న వీఆర్ఏ ల సంఘం అధ్యక్షుడు హుస్సేన్ భాష మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ వీఆర్ఏ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో తమ సమస్యలను పరిష్కరించుకునేందుకు దీక్ష నిర్వహించడం జరుగుతోందన్నారు. సమ్మె దీక్ష చేపట్టి 6 రోజులు అవుతున్న ప్రభుత్వ నుండి ఎటువంటి పరిష్కారం కనిపించడం లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తమ ఇబ్బందులను గుర్తించి తమకు సంబంధించిన సమస్యలను డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని లేని పక్షంలో సమ్మె ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ఆయా గ్రామాల వీఆర్ఏ లు పాల్గొన్నారు.

## సొంత అవసరాలకు చేతిపంపు నీరు అక్రమంగా తరలింపు.

రుద్రవరం. పల్లె వెలుగు : ఈ ఏడాది వర్షాభావ పరిస్థితుల కారణంగా వర్షాలు కురవకపోవడంతో గ్రామాల్లో ప్రజలకు పశువులకు త్రాగునీటికి ఇబ్బందులు పడాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. ఒకవైపు అధికారులు తెలుగంగ ప్రధాన కాలువ నుంచి ఉప కాలువల ద్వారా చెరువులకు కుంటలకు నీరు నింపి తగ్గిపోయిన భూగర్భ జలాలు పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నారు. గ్రామాల్లో ఉన్న చేతి పంపుల ద్వారా ప్రజలు త్రాగునీరు అవసరాలు తీరుతున్నాయి. ఉన్న కాస్తనీటిని పొదుపుగా వాడుకోవాలని అధికారులు ఒకవైపు చెబుతున్నప్పటికీ ఆచరణలో మాత్రమే అమలు కావడం లేదు. కొందరు తమ స్వార్థం కోసం ప్రజల అవసరాలు తీర్చే చేతిపంపులకు విద్యుత్ మోటార్లు అమర్చి పైపుల ద్వారా సొంత పనులకు ఉపయోగించుకుంటున్నారు. మండలంలోని బి నాగిరెడ్డి పల్లె గ్రామంలో తెలుగు గంగ కాలువ సమీపంలో కొత్త కాలని (కొత్త ఇండ్లు) లో ఉన్న చేతి పంపుకు విద్యుత్ మోటార్ను అమర్చి పైపుల ద్వారా సొంత అవసరాల కోసం ఉపయోగించుకుంటున్నారు. దీంతో త్రాగునీటి అవసరాలు కోసం ప్రజలు ఉపయోగించుకుంటున్న చేతిపంపు లో భూగర్భ జలం తగ్గి త్రాగు నీటికి కూడా ఇబ్బంది పడాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. అక్రమంగా ప్రభుత్వ చేతిపంపుకు విద్యుత్ మోటార్ అమర్చి పైపుల ద్వారా నీటిని ఉపయోగించుకుంటున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.



## త్వరలోనే అన్ని చెరువులకు నీరు...

### తెలుగంగ ప్రాజెక్ట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మురళీకృష్ణ.



రుద్రవరం. పల్లె వెలుగు : త్వరలోనే అన్ని చెరువులకు నీరు ఇవ్వడం జరుగుతుందని ఆళ్లగడ్డ తెలుగు గంగ ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మురళీకృష్ణ తెలిపారు. సోమవారం ఆయన తెలుగంగ ప్రధాన కాలువ 28, 29 ఉపకాలువలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 28 ఉపకాలవ కింద ఉన్న మిట్టపల్లి, ఆలమూరు, యాదవాడ, తిప్పనపల్లి, చెరువులు 50 శాతం వరకు రేపటిలోగా నీరు చేరుతుందన్నారు. 29 బ్లాక్ కింద ఉన్న బాచుపల్లి, బాచుపల్లి తండా చెరువులకు నీరు చేరిందని ముత్యాలపాడు చెరువు కూడా నీరు చేరే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ చెరువులకు నీరు చేరేందుకు 12 ఉపకాలవ నుంచి 22 ఉపకాలువల వరకు ఉన్న బ్లాకులను మూసి వేయడం జరిగిందన్నారు. 10,11,15 ఏ, 15 బి18 బ్లాకులు గేట్లుకొంతమేర తెరిచి ఉంచడం జరిగిందన్నారు. 58 కిలోమీటర్ దగ్గర ప్రస్తుతము 960 క్యూసెక్కుల సామర్థ్యంతో నీరు ప్రవహిస్తూ ఉందన్నారు. 78 కీ మీటర్ వరకు నీరు ఇప్పటివరకు చేరిందన్నారు. ఇదే విధంగా నీటి ప్రవాహము కొనసాగితే10 కి మీటర్లు దూరంలో ఉన్న చింతలచెరువుకు రెండు రోజుల్లోగా నీరు చేరుతుందన్నారు. అందువల్ల ఈ చెరువుల కింద ఉన్న రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. చెరువుల చేరిన నీరును త్రాగునీటి అవసరాలకు మాత్రమే ఉపయోగించుకోవాలన్నారు. ఆయన వెంట తెలుగు గంగ సిబ్బంది ఉన్నారు.

## దాడులు, బెదిరింపులు ఆపాలి.



ఆదోని (పల్లె వెలుగు): ఆదోని మండల పరిధిలోని సంతెకుళ్లూరు గ్రామంలో ఇటీవల జరిగిన ఘటనలో గాయపడి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త చిన్న ఎర్రిస్వామిని జయ మనోజ్ రెడ్డి పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని ఘటనకు సంబంధించిన వివరాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జయ మనోజ్ రెడ్డి మాట్లాడుతూ చిన్న చిన్న విషయాలకే గొడవలకు దిగడం, దాడులకు పాల్పడటం సరికాదన్నారు. గ్రామాల్లో ఏవైనా సమస్యలు ఉంటే పోలీసులను, న్యాయవ్యవస్థను ఆశ్రయించి చట్టపరంగా పరిష్కరించుకోవాలని సూచించారు. బాధితులను బెదిరించడం, కేసులు పెట్టకుండా ఒత్తిడి చేయడం వంటి చర్యలకు స్వస్తి పలకాలని ఆయన కోరారు. ఘటనలపై పోలీసులు నిష్పక్షపాతంగా విచారణ జరిపి, చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. తమ పార్టీ కార్యకర్తలపై ఇలాంటి ఘటనలు పునరావృతమైతే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి చట్టపరంగా పోరాడతామని జయ మనోజ్ రెడ్డి స్పష్టం చేశారు. గ్రామాల్లో శాంతియుత వాతావరణం నెలకొల్పడంతో పాటు ప్రజల భద్రతకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని ఆయన కోరారు.

## పది రోజులుగా తాగునీటి పైపులైన్ లీకేజీ.. అధికారుల మౌనం

హోళగుంద పల్లె వెలుగు సెప్టెంబర్ : 21 మండలంలోని గజ్జహల్లి గ్రామంలో తాగునీటి పైపులైన్ లీకేజీ కారణంగా భారీగా నీరు వృథాగా పోతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలోని బీసీ కాలనీలో పైపులైన్ లీకేజీ ఏర్పడి సుమారు పది రోజులు గడుస్తున్నా సమస్య పరిష్కారం కాలేదని వారు తెలిపారు. గ్రామంలో ఇప్పటికే తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని, భూగర్భ జలాలు సైతం అడుగంటడంతో ప్రజలు నీటి కోసం ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు పేర్కొన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో కొళాయి ద్వారా సరఫరా అయ్యే తాగునీరు పైపులైన్ లీకేజీతో రోడ్డుపైకి వచ్చి మురుగునీటిలో కలుస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. లీకేజీ విషయాన్ని గ్రామ పంచాయతీ సిబ్బంది, అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఇప్పటివరకు మరమ్మతులు చేపట్టలేదని కాలనీ వాసులు ఆరోపించారు. తాగునీటి కొరత ఉన్న సమయంలో విలువైన నీరు వృథా కాకుండా అధికారులు వెంటనే స్పందించి పైపులైన్ లీకేజీని అరికట్టాలని గ్రామస్థులు కోరుతున్నారు.



# పెండింగ్ లో ఉన్న

## 6,800 కోట్ల ఫీజు రీయంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి

### --ఏబీవీపీ కడప విభాగ్ కన్వీనర్ అభిలాష్



పోరుమామిళ్ల, సెప్టెంబర్ 21 ( పల్లె వెలుగు):రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న సుమారు ?6,800 కోట్ల ఫీజు రీయంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ)పోరుమామిళ్ల శాఖ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక అంబేద్కర్ సర్కిల్ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొని పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఏబీవీపీ కడప విభాగ్ కన్వీనర్ అభిలాష్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఫీజు రీయంబర్స్‌మెంట్,స్కాలర్‌షిప్‌లు సకాలంలో అందకపోవడంతో పేద, బడుగు,బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఫీజులు చెల్లించలేక అనేక మంది విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని,బకాయిల కారణంగా విద్యార్థులు తమకు రావాల్సిన సర్టిఫికెట్లను యాజమాన్యాల దగ్గరినుంచి పొందడంలో కూడా సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. విద్యార్థుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం ఎందుకు ఆలస్యం చేస్తోందని ప్రశ్నించారు. విద్యార్థుల ఓట్లతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం విద్యార్థుల సమస్యలకు ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. ఎన్నికల సమయంలో విద్యార్థులకు అండగా ఉంటామని,వారి భవిష్యత్తుకు ప్రాధాన్యత ఇస్తామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు ,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారు విద్యార్థుల సమస్యలపై తక్షణమే స్పందించాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న సుమారు ?6,800 కోట్ల ఫీజు రీయంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని,విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ఇకపై బకాయిలు పేరుకుపోకుండా సకాలంలో నిధులు విడుదల చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. లేని పక్షంలో రానున్న రోజుల్లో ఏబీవీపీ ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కార్తీక్,గురు శివ,బ్రాహ్మయ్య, శోభ,యాసిన్, రితీష్,జయచంద్ర, మహేష్, శేఖర్, ముని, అజయ్, మధు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

---

## ఫ్యామిలీ సర్టిఫికెట్ లేకుండానే భూమి ఆన్‌లైన్ మార్పు?

**-బొప్పాపురంలో రెవెన్యూ రికార్డులపై వివాదం.. జాయింట్ కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన బాధితుడు, న్యాయం చేస్తామని హామీ**




పోరుమామిళ్ల, సెప్టెంబర్ 21 ( పల్లె వెలుగు):
పేదల భూముల విషయంలో రెవెన్యూ రికార్డుల నిర్వహణపై మరోసారి ప్రశ్నలు తలెత్తుతున్నాయి. పోరుమామిళ్ల మండలం బొప్పాపురం గ్రామంలో 1987లో డీకేటీ పట్టా కింద మంజూరైన భూమికి సంబంధించి ఆన్‌లైన్ రికార్డుల మార్పుపై కుటుంబ సభ్యుల మధ్య నెలకొన్న వివాదం చివరకు జిల్లా ఉన్నతాధికారుల వద్దకు చేరింది. బాధితుడు చాటకొండ ఆనందరావు ఈరోజు కడప జిల్లా కలెక్టరేట్ లో జరిగిన గ్రీవెన్స్ సెల్ లో జాయింట్ కలెక్టర్ (జే.సీ ) మేడం కి లిఖితపూర్వకంగా అర్జీ సమర్పించారు. అర్జీని పరిశీలించిన జేసీ విచారించి తగిన న్యాయం చేస్తామని హామీ ఇచ్చినట్లు బాధితుడు తెలిపారు.

అసలేం జరిగింది?

బొప్పాపురం గ్రామంలోని సర్వే నంబర్ 187-1లో 15-08-1987న డీకేటీ పట్టా కింద 1.79 ఎకరాల భూమి తమ తల్లి చాటకొండ జీవమ్మ పేరు మీద మంజూరైందని ఆనందరావు తెలిపారు. తమ తల్లి జీవమ్మకు ముగ్గురు సంతానం ఉన్నారని, తల్లి తర్వాత ఆ భూమిపై ముగ్గురికి సమాన హక్కు ఉంటుందని పేర్కొన్నారు.

అయితే తమ కుటుంబంలోని ఒక వ్యక్తి ఎలాంటి ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్, డెత్ సర్టిఫికెట్, మిగిలిన వారసుల చీూజ లేదా ఇతర వారసత్వ ఆధారాలు సమర్పించకుండానే రెవెన్యూ రికార్డుల్లో తన పేరును నమోదు చేయించుకుని ఆన్‌లైన్‌లో భూమిని తన పేరు మీదకు మార్చుకున్నారని ఆయన ఆరోపించారు.

**నిబంధనలకు విరుద్ధంగా మ్యూటేషన్**

సాధారణంగా వారసత్వంగా భూమి మార్పు చేయాలంటే ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ తప్పనిసరి. అంతేకాకుండా విఆర్వో, ఆర్ఐ విచారణ, మిగిలిన వారసులకు నోటీసులు ఇవ్వడం వంటి ప్రక్రియలు పాటించాలి. కానీ ఈ కేసులో అలాంటి ప్రక్రియ ఏదీ పాటించకుండానే నేరుగా ఆన్‌లైన్ ఎంట్రీ చేసేశారని బాధితుడు జేసీ దృష్టికి తీసుకెళ్లారు.

ఇప్పటికే కలెక్టర్ కార్యాలయంలో పలుమార్లు ఫిర్యాదు చేసినా, పోరుమామిళ్ల డిప్యూటీ తాసిల్దార్ కు అర్జీ ఇచ్చినా స్పందన రాలేదని, ప్రస్తుతం ఈ సర్వే నంబర్ పై రీ-సర్వే జరుగుతున్నందున వివాదం పరిష్కారం అయ్యే వరకు రికార్డును హోల్డ్ లో పెట్టాలని ఆయన కోరారు.

**జేసీ కి ఇచ్చిన వినతిలో కీలక అంశాలు:**

జాయింట్ కలెక్టర్ కి ఇచ్చిన అర్జీలో బాధితుడు ఈ క్రింది అంశాలపై సమగ్ర విచారణ జరపాలని కోరారు.

1. 1987 నాటి అసలు డీకేటీ అసైన్మెంట్ రిజిస్టర్ పరిశీలన 2. వారసత్వ మార్పు కోసం ఇచ్చిన దరఖాస్తు, దానికి జతపరిచిన పత్రాలు ఏమిటి?
3. ఫ్యామిలీ సర్టిఫికెట్ లేకుండా ఏ ఆధారాలతో మ్యూటేషన్ చేశారు? ఏ అధికారి లాగిన్ తో ఆన్‌లైన్ చేశారు? 4. మిగిలిన వారసులకు నోటీసులు ఇచ్చారా? లేదా? ఒకవేళ నిబంధనలకు విరుద్ధంగా రికార్డు మార్పు జరిగి ఉంటే బాధ్యులపై చర్యలు తీసుకుని, అర్హులైన ముగ్గురు వారసులకు న్యాయం చేయాలని ఆనందరావు విజ్ఞప్తి చేశారు. జేసీ మేడం సానుకూలంగా స్పందించి, సంబంధిత ఆర్డీవో, తాసిల్దార్ తో విచారణ చేయించి న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో బాధితుడిలో ఆశలు చిగురించాయి.

## స్థానిక సంస్థల ఎన్నికలలో అందరు కలిసికట్టుగా పని చేయాలి.

**-ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి, గౌరు వెంకట్ రెడ్డి..**

పల్లె వెలుగు దినపత్రిక గడివేముల స్థానిక సంస్థల



ఎన్నికలలో సమీపిస్తున్న వేళ టిడిపి కార్యకర్తలు తో సమావేశం ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి, గౌరు వెంకటరెడ్డి గడివేముల మండలంలో ప్రతి ఒక్క గ్రామంలో కచ్చితంగా టిడిపి అభ్యర్థులను గెలిపించుకొని సత్తా చూపించాలని నాయకులకు కార్యకర్తలకు సమావేశం ఏర్పాటు చేసి పార్టీ విధావిధానాలపై పలు సూచనలు తెలియజేశారు. ఈ సందర్భంగా నందికొట్కూరు టిడిపి ఇన్చార్జి గౌరు వెంకట్ రెడ్డి మాట్లాడుతూ గడివేముల మండలంలో ఉన్న 16 గ్రామ పంచాయతీల నందు అన్ని గ్రామాలలో అభివృద్ధి బాటలో టిడిపి చేసిన పనుల గురించి అదేవిధంగా వారికి ఇంటి దగ్గరికి వెళ్లి వారి సమస్యలను తెలుసుకొని ఎప్పటికప్పుడు నోట్ చేసుకుని వాటిపైన ప్రత్యేక దృష్టి పెట్టి పనులు చేసే విధంగా చూడాలని మండల కార్యకర్తలకు లీడర్లకు పలు సూచనలు తెలిపారు. ఎమ్మెల్యే చరిత రెడ్డి మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వంలో వచ్చిన తర్వాత మన ఎంతగానో మండల అభివృద్ధికి కృషి చేస్తూ ముందుకు సాగుతున్న ఈ ప్రభుత్వానికి ప్రజలు ఎల్లవేళలా అండగా ఉంటారని తెలియజేస్తూ మండల అభివృద్ధి కోసం కొర్రపోలురు, సోమాపురం గ్రామాల మధ్య రహదారి ఏర్పాటు చేశాము అదేవిధంగా దుర్వేసి గ్రామానికి రహదారి ఏర్పాటు గడివేములకు బైపాస్ నిర్మాణము బండి ఆత్మకూరునుండి కరిమద్దెల గ్రామానికి రహదారి నిర్మాణం ఇవన్నీ త్వరలోనే పనులు ప్రారంభిస్తామని తెలియజేస్తూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికలపై మండల నాయకులతో విస్తృత సమావేశం నిర్వహించి మండలంలో గాని గ్రామంలో టిడిపి గ్రూపులో గ్రూపులుగా ఏర్పడి విభేదాలు తలెత్తకుండా రానున్న ఎన్నికలలో అందరూ కలిసికట్టుగా పనిచేసి గెలుపు లక్ష్యంగా ఎంపిటిసి, జడ్పిటిసి, సర్పంచులు, ఎంపీపీలు,ఈ ఎన్నికలపై ప్రత్యేక దృష్టి ఉంచి అందరూ కలిసికట్టుగా పనిచేసే కృషిచేసి టిడిపి సత్తా ఏమిటో నిరూపించే విధంగా చూపించాలని మన నాయకుడు చంద్రబాబు నాయుడు గారి ఆశయాలు మేరకు ప్రతి ఒక గ్రామం నందు టిడిపి కార్యకర్త వారి అవసరాలను గుర్తించి పనులు చేయించాలని, అదేవిధంగా ఇప్పుడు దాదాపు మండలంలో పింఛన్లు చాలామందికి నూతన పెన్షన్ విధానంలో నమోదు చేసుకున్న ప్రతి ఒక్కరికి కచ్చితంగా ఈ టిడిపి ప్రభుత్వం అందజేస్తుందని పిలుపునిచ్చారు, అభివృద్ధి ఏంటో ఇచ్చిన మాట ప్రకారం మహిళలకు ఉచిత బస్సు సంవత్సరానికి మూడు సిలిండర్లు అన్నదాత సుఖీభవ తల్లికి వందనం ఆటో డ్రైవర్లకు 15000, రూపాయలు పెంచిన పెన్షన్ 4000 రూపాయలను ఇలాంటి అభివృద్ధి పనుల గురించి మన ప్రియతమ ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు తూచా తప్పకుండా అమలు చేసినందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అదేవిధంగా మండల నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులు వైసీపీ నాయకులకు తొత్తులుగా ఉన్నారని మా మండలంలో ఇప్పటికీ వారికి లోబడి అధికారులు వారికే వారికే వత్తసు పలుకుతున్నారు అలాంటి వారి పైన ప్రత్యేక దృష్టి ఉంచాలని ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. మండలంలో గ్రామాలలో చిన్న చిన్న సమస్యలు ఏమైనా ఉంటే అందరూ కలిసికట్టుగా పనిచేయడానికి మీరు ఒక అభ్యర్థిని నియమించి వారు చెప్పిన విధంగా కలహాలు లేకుండా కలుసుకుపోయి స్థానిక సంస్థల ఎన్నికలలో అభివృద్ధి ఏమిటో ప్రజలకు చూపిస్తూ ప్రతి గ్రామంలో టిడిపి జెండా ఎగర విధంగా కృషి చేయాలని ఈ సమావేశంలో మండల టిడిపి నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు దేశం సత్యనారాయణరెడ్డి, మండల టిడిపి సీనియర్ నాయకుడు బిడుదురి సీతారాం రెడ్డి,నీటి సంఘం అధ్యక్షులు పంట రామచంద్ర రెడ్డి, ఈశ్వర్ రెడ్డి, సోషల్ మీడియా ప్రతినిధి బత్తుల సుభద్రమ్మ, బిసి సెల్ అధ్యక్షులు అంగజాల కృష్ణ యాదవ్, మంచాలకట్ట మురళీధర్ రెడ్డి, స్టేట్ అగ్రికల్చర్ సెక్రటరీ ఒడ్డు లక్ష్మీదేవి, సుదర్శన్ రెడ్డి, జయ ప్రకాష్ రెడ్డి,రఫీక్, మండల మైనార్టీ సంఘానికి చెందిన షేక్ అజీమ్ భాష, షేక్ నజీర్ వలి,మూల పెద్దమ్మ ఆలయ చైర్మన్ రమణారెడ్డి, షణ్ముఖ రెడ్డి ,అన్ని గ్రామాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతి అర్జీకి పరిష్కారం చూపాలి.

**పీజీఆర్ఎస్‌లో ఆర్డీవో కె. అరుణ దేవి ఆదేశం.**



ఆదోని (పల్లె వెలుగు): ప్రజల సమస్యలను పారదర్శకంగా, వేగవంతంగా పరిష్కరించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆదోని ఆర్డీవో కె. అరుణ దేవి తెలిపారు. సోమవారం ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమంలో ఆమె ప్రజల నుంచి వివిధ సమస్యలపై అర్జీలను స్వీకరించారు.

డివిజన్‌లోని వివిధ మండలాల నుంచి వచ్చిన ప్రజలు భూ వివాదాలు, రెవెన్యూ సమస్యలు, పట్టాదారు పాస్‌బుక్స్, వారసత్వ మార్పులు, సామాజిక భద్రతా పింఛన్లు, సంక్షేమ పథకాలు, ఇతర పరిపాలనా అంశాలకు సంబంధించిన వినతులను ఆర్డీవోకు సమర్పించారు.

ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించిన ఆర్డీవో, అర్జీదారుల సమస్యలను ఓపికగా విన్నారు. అనంతరం సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి అవసరమైన సూచనలు చేశారు. ప్రతి ఫిర్యాదును నిర్దేశిత గడువులోగా నాణ్యతతో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

అర్జీదారులు సంతృప్తి చెందే విధంగా చర్యలు తీసుకోవాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వ సేవలను సకాలంలో అందించాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, శాఖల మధ్య సమన్వయంతో పనిచేయాలని ఆర్డీవో పేర్కొన్నారు.

ప్రజలు తమ సమస్యలను నిర్భయంగా అధికారుల దృష్టికి తీసుకురావచ్చని, వాటి పరిష్కారానికి పీజీఆర్ఎస్ సమర్థవంతమైన వేదికగా పనిచేస్తోందని ఆమె తెలిపారు. ప్రతి వినతిని సానుకూల దృక్పథంతో పరిశీలించి పరిష్కరించడం ద్వారా ప్రజలకు మెరుగైన పరిపాలన అందించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ శాఖ అధికారులు, వివిధ శాఖల ప్రతినిధులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రెవెన్యూ అంశాలపై సమీక్షించిన జిల్లా కలెక్టర్.



పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. జిల్లా వ్యాప్తంగా చేపడుతున్న భూముల రీసర్వే, వెబ్‌ల్యాండ్ 2.0, పట్టా పుస్తకాల పంపిణీ ప్రక్రియను, ప్రతి నియోజకవర్గంలో హెలిప్యాడ్ కు అనువైన స్థలాలను ముందస్తుగా గుర్తించాలని జిల్లా కలెక్టర్ రాజ కుమారి గణియా తెలిపారు. సోమవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఫ్రీ సర్వే పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ, ఐ.వి.ఆర్.ఎస్, 22ఏ, రెవెన్యూ వన్ , ఓ ఆర్ ఎం ఎస్ , పి జి ఆర్ ఎస్, హౌ సెట్స్ తదితర అంశాలపై ఆర్డీవోలు, తాసిల్దార్లు లతో సమీక్షించారు.

జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో రీసర్వే ప్రక్రియను నిర్ణీత గడువులోగా పూర్తి చేసేందుకు లక్ష్యంగా పెట్టుకోవాలన్నారు. పట్టాదారు పాస్ పుస్తకాలకు సంబంధించిన డిజిటల్ సంతకాల ప్రక్రియను వేగవంతం చేసి, పెండింగ్‌లో ఉన్న అన్ని ఖాతాలకు డిజిటల్ సంతకాలను పూర్తి చేయాలని సూచించారు. డిజిటల్ సంతకాల ప్రక్రియ పూర్తయిన వెంటనే పాస్ పుస్తకాల ముద్రణ, పంపిణీ ప్రక్రియను సకాలంలో పూర్తి చేసేలా సమన్వయంతో చర్యలు చేపట్టాలని తెలిపారు. పెండింగ్ ఖాతాలను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, ఎటువంటి జాప్యం లేకుండా ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ప్రజలకు పట్టాదారు పాస్ పుస్తకాలు త్వరితగతిన అందేలా క్షేత్రస్థాయిలో ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.జిల్లాలో 22ఏ జాబితా సవరణ 22ఏ కు సంబంధించి అందిన దరఖాస్తుల పరిష్కార ప్రక్రియపై తాజా పురోగతిని అధికారులు వెల్లడించారు. దరఖాస్తులను నిబంధనల మేరకు పరిశీలించి, అర్హత కలిగిన వాటిని సకాలంలో పరిష్కరించేలా చర్యలు చేపడుతున్నారు.ప్రజల నుంచి అందుతున్న అర్జీలను సమగ్రంగా పరిశీలించి సకాలంలో పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని తెలిపారు పెండింగ్ అర్జీలను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, అనవసర జాప్యానికి తావులేకుండా పరిష్కార ప్రక్రియను వేగవంతం తెలిపారు. అందరికీ ఇల్లు పథకంలో భాగంగా జిల్లాలోని వివిధ డివిజన్లో లేఅవుట్ల ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లాల్లోని ప్రతి నియోజకవర్గంలో హెలిప్యాడ్ ఏర్పాటుకు అనువైన అన్ని విధాలుగా సౌకర్యవంతమైన స్థలాన్ని ముందుగానే గుర్తించాలని తెలిపారు. గుర్తించిన స్థలాల వివరాలను సంబంధిత రికార్డులు నమోదు ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్, డిఆర్ఓ రాము నాయక్, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# డోన్ నియోజకవర్గాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించాలి

బేతంచెర్లపల్లెవెలుగు సెప్టెంబర్ 21: నంద్యాల



జిల్లాలో నెలకొన్న తీవ్ర వర్షాభావ పరిస్థితుల కారణంగా రైతాంగం తీవ్రంగా నష్టపోయిందని, వెంటనే డోన్ నియోజకవర్గాన్ని కరువు ప్రాంతంగా, నంద్యాల జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించి రైతులను ఆదుకోవాలని సీపీఐ నంద్యాల జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు డిమాండ్ చేశారు.బేతంచెర్ల పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద సీపీఐ మండల కార్యదర్శి భార్గవ్ అధ్యక్షతన సీపీఐ, వైఎస్ఆర్ కాంగ్రెస్, కాంగ్రెస్, ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్, ఏపీ రైతు సంఘం, మాల మహానాడు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించి, అనంతరం తహసీల్దార్, ఎంపీడీవోలకు వినతిపత్రం సమర్పించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాయలసీమ కరువును జాతీయ విపత్తుగా ప్రకటించాలని, పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.50 వేల చొప్పున పరిహారం చెల్లించాలని, రైతుల రుణాలను మాఫీ చేసి రీషెడ్యూల్ చేయాలని కోరారు.

ప్రధాన డిమాండ్లు:

వ్యవసాయంపై ఆధారపడిన రైతు కుటుంబాల పిల్లలకు అన్ని రకాల విద్యా ఫీజులను మాఫీ చేయాలి.పశువులకు అవసరమైన పశుగ్రాసాన్ని ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేయాలి.హంద్రీ-నీవా కాలువ ద్వారా డోన్ నియోజకవర్గంలోని అన్ని చెరువులను నీటితో నింపి సాగు, తాగునీటి సమస్యను పరిష్కరించాలి.కరువు నేపథ్యంలో 14 రకాల నిత్యావసర సరుకులను రేషన్ షాపుల ద్వారా సబ్సిడీ ధరలకు పంపిణీ చేయాలి. గ్రామీణ వలసలను అరికట్టేందుకు వ్యవసాయ కూలీలకు 200 రోజుల పని దినాలు కల్పించి, రోజుకు రూ.600 వేతనం ఇవ్వాలి. ప్రస్తుత కేంద్ర ప్రభుత్వ ఉపాధి పథకం కింద ఏపీకి 2026-27 సంవత్సరానికి రోజువారీ వేతనం రూ.312 గా ఉందని, అందువల్ల రూ.600 వేతనం అనేది ఈ ధర్నా ద్వారా చేస్తున్న అదనపు డిమాండ్ గా పరిగణించాలని కోరారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పట్టణ కన్వీనర్ పిట్టల జాకీర్ హుస్సేన్, మండల కన్వీనర్ తిరుమలేశ్వర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు రామాంజి, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఉదయ్ కుమార్, రైతు సంఘం నాయకులు రమేష్ రెడ్డి, మాల మహానాడు బొల్లి మద్దిలేటి, తాలూకా తిరుమలేష్, డి.దస్తగిరి, బాలు, మధు, ఖదీర్, గోపి, రాముడు, సుబ్బరాయుడు, ప్రసాద్, ఈశ్వర్, చిన్నగోపి, అన్వాల తిరుమలేష్, శ్రీనివాసులు, వెంకటరాముడు, పురుషోత్తం రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, రమణారెడ్డి, మంగలి మద్దయ్య, రాఘవరెడ్డి, కొట్టాల రవి, కృష్ణయ్య, హెన్రీ బాబు, ఆదాము, జయరామిరెడ్డి, నాగతిమ్మయ్య, సతీష్, సంజీయుడు, సోమన్న, శ్రీరాములు, నాగేశ్వరరావు, నగేష్, సుంకన్న, నాగార్జున, కృష్ణ, సుధాకర్, మునిస్వామి, బొల్లి మద్దిలేటి మరియు విద్యార్థులు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎత్తిపోతల వద్ద అధికారుల హై డ్రామా



బండి ఆత్మకూరు పల్లె వెలుగు సెప్టెంబర్ 21: బండి ఆత్మకూరు ఎత్తిపోతల పథకం వద్ద ఆ శాఖకు చెందిన అధికారులు హై డ్రామా సృష్టించారు. గత కొద్ది నెలల క్రితం నుండి ఎత్తిపోతల పథకానికి సంబంధించి రాజకీయాలు చోటుచేసుకుంటున్నాయి. ఎత్తిపోతల శాఖకు చెందిన అధికారులు కొందరు సోమవారం 6 గంటల ప్రాంతంలో హడావుడిగా రైతులను పిలిపించి సమావేశం ఏర్పాటు చేశారు. అక్కడికి వచ్చిన కొంతమంది రైతులతో పాటు కౌలు రైతులతో సంతకాలు చేసే కార్యక్రమానికి పూనుకున్నారు. అక్కడికక్కడే తీర్మానం రాసి ఎత్తిపోతల పథకాన్ని గ్రామంలో ఒక వర్గానికి చెందిన నాయకులకు ఎత్తిపోతల పథకాన్ని లిఫ్ట్ ఇరిగేషన్ అధికారులు అప్పగించారు. చాలా రోజుల నుండి ఎత్తిపోతల పథకం విషయంలో చర్యలు తీసుకోమని రైతులు విజ్ఞప్తి చేస్తూనే ఉన్నారు. చెప్పా పెట్టకుండా వచ్చిన ఎత్తిపోతల అధికారులు, సోమవారం రాత్రి చీకటి పడే సమయంలో రైతుల సమక్షంలో ఎత్తిపోతల పథకానికి సంబంధించి తాళాలు పగలగొట్టారు. ఎత్తిపోతల నిర్వహణకు సంబంధించి అన్ని కులాలకు ప్రాధాన్యత కల్పించి కమిటీ ఏర్పాటు చేయాల్సి ఉంది. ఈ నిబంధనలను కాదని కౌలు రైతులతో సంతకాలు సేకరించడంలో ఎత్తిపోతల అధికారుల ఆంతర్యం ఏమిటో అర్థం కావడం లేదని కొందరు రైతులు చర్చించుకుంటున్నారు. తాళాలు పగలగొట్టి ఎత్తిపోతల అధికారులు ప్రవర్తించిన తీరుపై రైతులు తిక్కన మక పడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ విషయంపై పలుమార్లు సంబంధిత అసిస్టెంట్ ఇంజనీర్ ను వివరణ కోరే ప్రయత్నం చేసినప్పటికీ ఆయన స్పందించలేదు. ఆఖరి క్షణంలో ఓ కింది స్థాయి అధికారి ఈ విషయంపై స్పందించారు. ఎత్తిపోతల వద్ద సమావేశం నిర్వహిస్తున్నట్లు రైతులకు ముందుగానే తెలియపరచడం జరిగిందని చెప్పుకొచ్చారు.

## దేవరగట్టు మాళ మల్లేశ్వర స్వామి దసరా ఉత్సవాలకు శ్రీకారం

హోళగుంద పల్లె వెలుగు సెప్టెంబర్ : 21 నేరణికి, నేరణికొండ, కొత్తపేట గ్రామాల్లో



అక్టోబర్ 15 నుంచి 25 వరకు మాళ మల్లేశ్వర స్వామి దసరా ఉత్సవాలు నిర్వహించనున్నారు. ఈ మేరకు ఆలయ నిర్వాహకులు ఉత్సవాల షెడ్యూల్‌ను ప్రకటించారు.

ఉత్సవాల్లో భాగంగా అక్టోబర్ 15న గురువారం దేవరగట్టు క్షేత్రంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు ప్రారంభమవుతాయి. అక్టోబర్ 21న బుధవారం విజయదశమి, బన్ని ఉత్సవాలకు సంబంధించిన ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. 22న ఉడుముడు ఉత్సవం, 23న స్వామివారి పంచామృతాభిషేకం, రుద్రాభిషేకం, శాంతి పూజ తదితర కార్యక్రమాలు, 24న ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. అక్టోబర్ 25న ఆదివారం శ్రీశ్రీశ్రీ మాళ మల్లేశ్వర స్వామి వారికి నేరణికి గ్రామానికి గ్రామోత్సవం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. దేవరగట్టు ఉత్సవాలకు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చే అవకాశం ఉండటంతో అవసరమైన ఏర్పాట్లు చేపట్టాలని నిర్వాహకులు కోరారు. నేరణికి గ్రామస్తులు, దేవరగట్టు స్వామి భక్తులు, పరిసర గ్రామాల ప్రజలు ఉత్సవాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీ జెండా ఎగురవేయాలని పిలుపు నిచ్చిన మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి.



పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో నంద్యాల గడ్డపై వైసీపీ జెండా ఎగురవేద్దామని మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి పిలుపునిచ్చారు. నంద్యాల పట్టణం అన్నపూర్ణ ఫంక్షన్ హాల్ నందు నేటి సాయంత్రం నిర్వహించిన వైఎస్సార్‌సీపీ నంద్యాల మండల స్థాయి నాయకులు, కార్యకర్తలతో సమీక్షా సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా ప్రసంగించారు. అనంతరం వైసీపీ నాయకులకు, కార్యకర్తలకు పార్టీ గుర్తింపు కార్డులను అందజేశారు. కార్యక్రమంలో... ఎమ్మెల్సీ ఇసాక్ బాష, వైసీపీ నంద్యాల నియోజకవర్గ పరిశీలకులు సద్దల సూర్యనారాయణ రెడ్డి, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్లు పురుషోత్తం రెడ్డి, విజయశేఖర్ రెడ్డి, మహేశ్వరరెడ్డి, ఎంపీపీ శెట్టి ప్రభాకర్, వైసీపీ నంద్యాల మండల అధ్యక్షుడు బసవేశ్వరరెడ్డి, మండల నాయకులు, సర్పంచ్లు, ఎంపీటీసీలు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి మాట్లాడుతూ... చంద్రబాబు ప్రభుత్వంపై ఆయన తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఎన్నికల ముందు సూపర్ సిక్స్ అంటూ ఊకదంపుడు ఉపన్యాసాలు ఇచ్చిన కూటమి నాయకులు, నేడు అధికారంలోకి వచ్చాక ఆ హామీలను అటకెక్కించారని ఆరోపించారు. రాష్ట్రంలో కరువు తాండవిస్తున్నా, తాగు, సాగునీరు ఇవ్వలేని అసమర్థ స్థితిలో ప్రభుత్వం ఉందని విమర్శించారు. కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం దక్కుతుందని పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీ జెండా ఎగురవేయడానికి సమిష్టిగా కృషి చేద్దామని పిలుపు నిచ్చారు.

# ఆదోని డివిజన్‌లో కరువు ఛాయలు!.

ఆదోని (పల్లె వెలుగు): ఆదోని రెవెన్యూ డివిజన్ పరిధిలోని పది మండలాలను తక్షణమే కరువు మండలాలుగా ప్రకటించి, కరువు సహాయక చర్యలు చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం, కౌలు రైతు సంఘాల నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం ఆదోని రెవెన్యూ డివిజన్ కార్యాలయం ఎదుట రైతులు, వ్యవసాయ కూలీలు, కౌలు రైతులతో కలిసి పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. అనంతరం ఏవోకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కే. వెంకటేశులు, ఉపాధ్యక్షులు మల్లయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు లింగన్న, తిక్కన్న మాట్లాడుతూ ఈ ఏడాది ఎల్‌నినో ప్రభావంతో తీవ్ర వర్షాభావ పరిస్థితులు ఏర్పడ్డాయని అన్నారు. వర్షాలు లేక పంటలు పూర్తిగా ఎండిపోయాయని, ఎకరాకు సుమారు రూ.50 వేల వరకు పెట్టుబడి పెట్టిన రైతులు తీవ్రంగా నష్టపోయారని తెలిపారు. కనీసం విత్తనాల ఖర్చు కూడా తిరిగి వచ్చే పరిస్థితి లేదన్నారు.

### పనులు లేక కూలీల వలసలు

రైతుల పరిస్థితి దారుణంగా ఉంటే వ్యవసాయ కూలీలకు సైతం పనులు లేక వలసలు వెళ్లే పరిస్థితి ఏర్పడిందని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి హామీ పనులు అరకొరగా కల్పించడం వల్ల కూలీలకు సరిపడా ఉపాధి లభించడం లేదన్నారు. కనీసం 200 రోజుల పని కల్పించి రోజుకు రూ.700 వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు.

ఇప్పటికే చేసిన ఉపాధి పనులకు సంబంధించిన పెండింగ్ వేతనాలు కూలీల ఖాతాల్లో జమ కాలేదని, కొన్ని గ్రామాల్లో పనులను గుర్తించకపోవడం వల్ల ఉపాధి అవకాశాలు కూడా దక్కడం లేదని పేర్కొన్నారు.

### పశువులకు మేత లేదు.. తాగునీటికి కష్టాలు

కరువు కారణంగా పశువులకు మేత కూడా దొరకడం లేదని, దీంతో రైతులు పశువులను కబేళాలకు తరలించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. అనేక గ్రామాల్లో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని తెలిపారు. కొద్దిపాటి పంట దిగుబడి వచ్చినా గిట్టుబాటు ధరలు లేక రైతులు మరింత నష్టపోతున్నారని అన్నారు. టమోటాకు ధర లేక పొలాల్లోనే వదిలేసే పరిస్థితి ఏర్పడిందని, పత్తి, వేరుశనగ తదితర పంటలకు కూడా గిట్టుబాటు ధరలు లభించడం లేదని పేర్కొన్నారు.



సాగునీరు అందక ఎండిపోతున్న పంటలు

గురు రాఘవేంద్ర ప్రాజెక్టు, ఎల్ఎల్‌సీ, గాజులదిన్నె ప్రాజెక్టుల కింద పంటలకు సాగునీరు అందక ఎండిపోతున్నాయని నాయకులు తెలిపారు. బోర్లు, బావుల కింద భూగర్భ జలాలు అడుగంటిపోవడంతో అరకొరగా పంటలు వస్తున్నాయని అన్నారు.

తుంగభద్ర నదిలో నీటి లభ్యత లేక ఎత్తిపోతల పథకాలు సైతం నిరుపయోగంగా మారాయని, ఫలితంగా రైతులు పంటలు సాగు చేయలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇంతటి తీవ్రమైన కరువు పరిస్థితులు నెలకొన్నా ప్రభుత్వం, అధికారులు ఇప్పటివరకు పరిస్థితిని గుర్తించకపోవడం దుర్మార్గమని విమర్శించారు.

పంట నష్టపరిహారం ఎకరాకు రూ.50 వేలు ఇవ్వాలి

రైతులు పత్తి పంటకు ఎకరాకు రూ.2 వేల చొప్పున అప్పులు చేసి ఇన్సూరెన్స్ ప్రీమియం చెల్లించారని నాయకులు తెలిపారు. పంటలు లేక పెట్టుబడి కూడా తిరిగి రాక, గత అప్పులు తీర్చలేని పరిస్థితిలో రైతులు సైతం వలస బాట పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

తక్షణమే ఆదోని రెవెన్యూ డివిజన్ పరిధిలోని పది మండలాలను కరువు మండలాలుగా ప్రకటించి కరువు సహాయక చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.50 వేల పంట నష్టపరిహారం, ఇన్సూరెన్స్ పరిహారం అందించాలని కోరారు.

### కరువు నివారణకు శాశ్వత చర్యలు చేపట్టాలి

శాశ్వత కరువు నివారణ చర్యల్లో భాగంగా ఎదవతి, మేలుగునూరు వంద కాలువ, ఆర్డీఎస్ కుడి కాలువ తదితర ప్రాజెక్టులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఆదోని డివిజన్‌లోని పది మండలాల్లో ఏ ఒక్క మండలాన్ని కూడా కరువు మండలంగా ప్రకటించకపోతే పెద్ద ఎత్తున ఆర్డీఓ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఆదోని ప్రాంతంలోని కరువు పరిస్థితులపై ఎమ్మెల్యేలు, ఎంపీలు దృష్టి సారించి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు.

### కౌలు రైతులను ఆదుకోవాలి

కౌలు రైతులకు కొత్త చట్టం తీసుకువచ్చి గుర్తింపు కార్డులు ఇవ్వాలని, అన్నదాత సుఖీభవ, పంట నష్టపరిహారం వంటి ప్రభుత్వ పథకాలతో పాటు కౌలు రైతుల పేర్లతోనే ఈ-క్రాప్ నమోదు చేయాలని డిమాండ్ చేశారు. కౌలు రైతులను కూడా ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

నిత్యావసర సరుకుల ధరలను నియంత్రించాలని, అవసరమైతే కరువు ప్రాంతాల్లో ఉచితంగా సరఫరా చేయాలని, కరువు పెన్షన్లు అందించాలని డిమాండ్ చేశారు. రైతుల పంట రుణాలను మాఫీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అయ్యప్ప, రజక వృత్తిదారుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ముక్కన్న, సీఐటీయూ జిల్లా నాయకులు ఈరన్న, రైతు సంఘం జిల్లా నాయకులు ఈరన్న, నరసింహులు, దేవపుత్ర, వీరేష్, హనుమంతు, వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం, కౌలు రైతు సంఘాల జిల్లా, డివిజన్, మండల నాయకులు హనుమంతు, అబ్దుల్, హనుమంత రెడ్డి, యోహాన్ తదితరులతో పాటు వివిధ మండలాల నుంచి పెద్ద సంఖ్యలో రైతులు, వ్యవసాయ కూలీలు పాల్గొన్నారు.

Printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No :-9849499960,9059696959 Email id: Pallevelugunews9@gmail.com